
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
8 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 170
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

- రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి
- ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్
- హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్
- ప్రజల మనోభావాలు దిబ్బతింటాయని పిటిషన్
- విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి
- హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!

**హైదరాబాద్, తరంగాలు**
తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. -మిగతా 3 లో

# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా.?



- గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడమా కేసీఆర్?
- కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు
- ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు
- కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు
- నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణ
- మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం పోతడి
- కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**నల్గొండ,తరంగాలు**
ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ -మిగతా 3 లో



# మీ పోరాటానికి అండగా ఉంటాం



- ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి
- బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
- లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం
- అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు


**హైదరాబాద్, తరంగాలు**
వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి -మిగతా 3 లో



## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

- ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క


**హైదరాబాద్,తరంగాలు**
మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశం -మిగతా 3 లో



## కూటమికి సారధ్యం వహిస్తా

- ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధం
- భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా..
- చానల్ ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు
- మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల మిశ్రమస్పందన

**కోల్‌కత్తా,తరంగాలు**
ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో -మిగతా 3 లో



## పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్

ప్రజాపాలన కాదు.. నిర్బంధ పాలన
మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, తరంగాలు**
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారని విమర్శించారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేంత్‌రెడ్డి.. -మిగతా 3 లో

## ఇకపై అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు



- టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్
- సన్నాహాలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,తరంగాలు**
ఇకపై తెలంగాణలో అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి -మిగతా 3 లో



## మరో 15 ఏళ్లు మాదే అధికారం

- ఏడాది పాటు అద్భుతమైన పాలన
- రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధం
- తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,తరంగాలు**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంది. నేతలంతా విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ ఐదేళ్ళు కాదు.. రానున్న మరో పదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరి ఏడాది -మిగతా 3 లో

# ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరింపులు

### అప్రమత్తమైన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం



**న్యూఢిల్లీ, తరంగాలు**

ప్రధాని నరేంద్ర మోదీని హత్య చేస్తామని ఒక బెదిరింపు సందేశం వాట్సాప్ ద్వారా ముంబై పోలీసులకు శనివారం అందింది. ట్రాఫిక్ పోలీస్ హెల్ప్ లైన్ కు పంపిన ఆ మెసేజ్ లో మోదీని లక్ష్యంగా చేసుకుని ఇద్దరు ఐఎస్ ఐ ఏజెంట్లు బాంబు పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని చంపేస్తామని ముంబై పోలీసులకు రెండు వారాల క్రితం కూడా ఒక మెసేజ్ వచ్చింది.ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం వచ్చిన నంబర్ రాజస్థాన్ లోని అజ్మీర్ లో ఉన్నట్లు గుర్తించామని, దుండగుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రధాని మోదీ ని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం పంపిన వ్యక్తి మానసిక రోగి అయి ఉండవచ్చని, లేదా మద్యం మత్తులో ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. పీఎం మోదీ ని హత్య చేస్తామని గతంలో ముంబై పోలీసులకు బెదిరింపు సందేశం వచ్చింది. గతవారం ముంబై పోలీసులకు ఒక అజ్ఞాత కాల్ వచ్చింది. ప్రధాని మోదీని చంపేయనున్నట్లు ఆ కాల్ చేసిన మహిళ హెచ్చరించింది. అనంతరం, ఆ 34 ఏళ్ల మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆమె నేపథ్యాన్ని పరిశీలిస్తున్నారు. గత బుధవారం ఉదయం 9.13 గంటలకు ముంబై మెయిన్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఓ మహిళ ఫోన్ చేసి పీఎం మోదీని చంపేందుకు కుట్ర పన్నారని, అందుకు ఆయుధం సిద్ధంగా ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

# జైలుకు వెళ్లే తొందరలో కెటిఆర్

### -బాంబులు అనగానే భయంతో వణుకు
### -మంత్రి పొంగులేటి విమర్శలు



**హైదరాబాద్,తరంగాలు**

నేను బాంబులు అనగానే కేటీఆర్ ఉలిక్కిపడ్డారు.. బాంబులు పేలతాయి అనగానే ఢిల్లీకి ఎందుకు వెళ్లారు... కేంద్ర పెద్దలతో ఏం ఒప్పందం చేసుకున్నారని ,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. జైలుకు వెళ్లడానికి కేటీఆర్‌కు ఆత్రుత ఎందుకు అంటూ హాట్ కామెంట్స్ చేశారు. తప్పు రుజువైనప్పుడు జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. నేను అమిత్ షా కాళ్లు మొక్కిన అనడానికి సిగ్గుండాలి.. నా తల్లిదండ్రుల తర్వాత నేను కేసీఆర్ కాళ్లు మాత్రమే మొక్కిన. మెడలో పార్టీ కండువా వేసి ఆ కండువాతో నా గొంతు కోశారు. ఐదేళ్లు నా రాజకీయ జీవితం నాశనం చేశారు‘ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు పగటి కలలు మానుకోవాలని హితవుపలికారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. రాజీవ్ గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చేది లేదన్నారు. విగ్రహాలు ఉండాల్సిన చోటనే ఉన్నాయన్నారు. రైతులను యువకులను బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేశామని, యువకులకు 57 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఏడాది పాలనలో తాము చెప్పని హామీలు కూడా నెరవేర్చామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశార్ణు.

# హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ

**హైదరాబాద్, తరంగాలు**




హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు.. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

# దూకుడు పెంచిన బీఎస్ఎన్ఎల్..

### ఉచితంగా 500 ఛానెల్స్‌ను వీక్షించేలా ఐఎఫ్‌టీవీ సేవలు ప్రారంభం

**హైదరాబాద్,తరంగాలు**


ప్రముఖ ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎనల్ దూకుడుపెంచింది. తక్కువ ధరలో మంచి మంచి బెనిఫిట్స్‌తో కూడిన రీ ఛార్జ్ ప్లాన్స్‌ను అందిస్తూ ప్రైవేట్ టెలికం సంస్థలకు గట్టి పోటీనిస్తున్న బీఎస్ఎన్ఎల్ తాజాగా బ్రాడ్‌బ్యాండ్ ఆధారిత డిజిటల్ టీవీ సేవలను అందిస్తోంది. ఐఎఫ్‌టీవీ పేరుతో ఈ సేవలను ప్రారంభించింది. ఇప్పటికే కొన్ని ప్రదేశాల్లో ఈ సేవలు ప్రారంభం కాగా తాజాగా పంజాబ్‌లో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందుకోసం బీఎస్ఎన్ఎల్ స్కైప్‌తో ఒప్పందం చేసుకుంది. బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ వినియోగదారులు 500 కంటే ఎక్కువ లైవ్ టీవీ ఛానెల్స్‌ను ఉచితంగా వీక్షించే అవకాశం లభిస్తుంది. అన్ని ఛానెల్స్‌ను హెచ్‌డీ క్వాలిటీతో వీక్షించవచ్చు. దీంతో పాటు అదనంగా వినియోగదారులు 20 కంటే ఎక్కువ OTT యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను కూడా పొందొచ్చు. ఇక Skypro విషయానికొస్తే ఇది ఒక ఇంటర్నెట్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ ప్రొవైడర్. ఇది ఇంటర్నెట్ ప్రోటోకాల్ టీవీ సర్వీస్ ( IPTV ) సర్వీస్‌ను అందిస్తోంది. పంజాబ్‌లో ఈ సేవలను తాజాగా బీఎస్ఎన్ఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ రాబర్ట్ రవి ప్రారంభించారు. ముందుగా, చండీగఢ్‌లోని 8,000 మంది BSNL భారత్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సేవలతో వినియోగదారులు సెటప్ బాక్స్ లేకుండానే టీవీని వీక్షించవచ్చు. అలాగే SonyLIV, Zee5, Disney+ Hotstar వంటి 20కి పైగా ప్రముఖ OTT ప్లాట్‌ఫారమ్‌లకు కూడా ఉచితంగా యాక్సెస్ పొందొచ్చు. ఈ సేవలను పొందడానికి స్మార్ట్ టీవీలో స్కైపో యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు. అదే విధంగా బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్‌కు కనెక్ట్ అయితే సరిపోతుంది కంటెంట్ వీక్షించవచ్చు. ఇలా యూజర్లను ఆకట్టుకునే దిశగా బీఎస్ఎన్ఎల్ రోజురోజుకీ తన దూకుడును పెంచుతోంది.

# మైనర్‌పై హత్యాచారం చేసిన వ్యక్తికి మరణశిక్ష

### -19 ఏళ్ల యువకుడికి మరణశిక్ష
### -పశ్చిమ బెంగాల్ స్థానిక కోర్టు కీలక తీర్పు

**పరగణా, తరంగాలు**

పశ్చిమబెంగాల్లోని దక్షిణ 24 పరగణాల్లో అక్టోబర్ 4న తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన 19 ఏళ్ల యువకుడికి స్థానిక కోర్టు మరణశిక్ష విధించింది. కుల్తాలీ ప్రాంతంలో నేరం జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడు ముస్తాకిన్ సర్దార్ ను అక్టోబర్ 5న తెల్లవారుజామున 3 గంటలకు అరెస్టు చేశారు. దేశాన్ని కుదిపేసిన కోల్కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో ఆగస్టు 9న 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య జరిగిన రెండు నెలల తర్వాత ఈ ఘటన జరిగింది. బాధిత బాలికను అత్యాచారం చేసి, దారుణంగా హింసించి హత్య చేసిన ఘటనపై స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. అక్టోబర్ 5న గ్రామస్తులు స్థానిక పోలీసులపై దాడి చేసి స్థానిక మహిష్మారీ పోలీస్ ఔట్ పోస్టులోని కొంత భాగాన్ని తగలబెట్టారు. స్థానిక తృణమూల్ కాంగ్రెస్ లోక్ సభ సభ్యురాలు ప్రతిమా మొండల్ ను బాలిక కుటుంబాన్ని కలవకుండా అడ్డుకున్నారు. నిందితుడిని ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే అరెస్ట్ చేసిన పోలీసులు అతడిపై బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 103, 66, పోక్సో (లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ) చట్టంలోని సెక్షన్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధిత బాలిక ప్రైవేట్ ట్యుటోరియల్ క్లాసుకు హాజరై తన ఇంటికి నడుచుకుంటూ తిరిగి వెళ్తోంది. నిందితుడు ముస్తాకిన్ సర్దార్ తన సైకిల్ పై ఆమెను ఇంటి వద్ద దింపుతానని




చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి, అత్యాచారం చేసి హత్య చేశాడు. సర్దార్ చిన్నారిని ఎత్తుకోవడాన్ని తాను చూశానని ఈ కేసులోని సాక్షుల్లో ఒకరు కోర్టులో చెప్పారు. ఆ వ్యక్తి సర్దార్ ను ప్రశ్నించగా కుటుంబ సభ్యుల సూచన మేరకు ఆమెను ఇంటి వద్ద డ్రాప్ చేయడానికి తీసుకువెళ్తున్నానని చెప్పాడు. బాధితురాలిని ముస్తాకిన్ సర్దార్ దారుణంగా హింసించినట్లు పోస్ట్ మార్టం నివేదికలో తేలింది. బాధితురాలి శరీరంపై 38 గాయాలు కనిపించాయి. ఆమె పుర్రె పగిలిపోయింది. చేయి విరిగిపోయింది. శాస్త్రీయ ఆధారాలు, డీఎన్ఏ పరీక్షల్లో సర్దార్ ఈ దారుణానికి పాల్పడినట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఈ నేరంపై దర్యాప్తు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం బరూయిపూర్ పోలీసు సూపరింటెండెంట్ పలాష్ చంద్ర ధాలి నేతృత్వంలో ఎనిమిది మంది సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఆ తరువాత 61 రోజుల పాటు కోర్టులో విచారణ సాగింది. పోక్సో కోర్టు న్యాయమూర్తి సుబ్రతా ఛటోపాధ్యాయ శుక్రవారం దోషికి మరణ శిక్ష విధిస్తున్నట్లు ప్రకటించారు. శిక్షను ప్రకటించే సమయంలో దోషిలో ఎటువంటి పశ్చాత్తాపం కనిపించలేదన్నారు. దోషికి మరణ శిక్ష తో పాటు బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారాన్ని కోర్టు ప్రకటించింది. "మరణశిక్షతో మేం సంతోషంగా ఉన్నాం. అయితే దోషి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి బెయిల్ పొందవచ్చు. ఇలాంటి ఘటనలు సర్వసాధారణం" అని బాధితురాలి తండ్రి మీడియాకు తెలిపారు.

# తెలంగాణను మరోసారి భూప్రకంపనలు

**హైదరాబాద్ తరంగాలు**

తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1.22 గంటల ప్రాంతంలో కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని ప్రభావంతో కృష్ణ పరివాహక ప్రాంతంలో, జూరాల ప్రాజెక్టుకు ఎగువ, దిగువన ప్రాంతాల్లో భూప్రకంపలు వచ్చాయి. మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా భూ ప్రకంపనలు వచ్చాయి. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో దాని ప్రభావం కనిపించినట్టు పేర్కొన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర,



ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇంతకుముందు 2018లో చివరిసారిగా తెలంగాణలో భూమి కంపించింది. కాగా 5 కన్నా అధిక తీవ్రతతో దక్షిణ భారతంలో భూమి కంపించడం 55 ఏండ్ల తరువాత అదే మొదటిసారి. భూకంపాలు సంభవించే ప్రాంతాలను, వాటి తీవ్రత దృష్ట్యా జోన్2, జోన్-3, జోన్-4, జోన్-5గా నాలుగు జోన్లుగా విభజించారు. జోన్-5 అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతం. అతితక్కువ తీవ్రత కలిగిన ప్రాంతం జోన్-2. ప్రస్తుతం తెలంగాణ అతి తక్కువ స్థాయి భూకంపాలు సంభవించే జోన్-2లో ఉంది. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫాల్ట్ జోన్ ఉంది. ఇది భూకంపానికి కారణమవుతుంది. ఫాల్ట్ జోన్ అంటే భూమి అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒకదానితో ఒకటి అకాస్మాత్తుగా జారిపోయే ప్రదేశం. ఒక్కోసారి అంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే అపారమైన శక్తి భూకంపాలుగా వస్తుంది. గోదావరి బేసిన్‌లో పలు చోట్ల పగుళ్లు, లోపాటు ఉన్నట్లు భూకంప శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇదే ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ – ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

(మొదటి తరువాయి)

స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన వాడేనన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడు సాయుధ రైతాంగ పోరాటం గుర్తుకువస్తుందన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని విమర్శించారు. ఉమ్మడి ఏపీ పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని మండిపడ్డారు. నల్గొండకు కృష్ణా జలాలు తీసుకొచ్చి నేలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని కేసీఆర్ గతంలో అన్నారని, కానీ తాము మాత్రం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. మూడ్రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు. నల్గొండ జిల్లా భూముల్ని తడిపేందుకు కృష్ణమ్మ బిరబిరా తరలివచ్చే తరుణం ఆసన్నమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. నార్కట్‌పల్లిలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమైంది. నల్గొండ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌ని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగా వాట్ల యూనిట్ -2 ను ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రేవంత్ భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నరు. నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే కాదు.. 107 గ్రామాలకు తాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌కి.. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తయింది. 2 మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లో 70 శాతం నీటిని నింపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్ట్‌ని ప్రారంభించడంతో పాటు రిజర్వాయర్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా 500 కోట్ల వ్యయంతో కాలువ పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయనున్నట్లు.. ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండ శివారులోని పానగల్‌లో ఉన్న ఉదయసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి.. 0.3 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న బ్రాహ్మణవెల్లెం రిజర్వాయర్‌లో నీటిని నింపుతారు. పానగల్ నుంచి 7 కిలోమీటర్ల ఓపెన్ కాలువ, కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి దగ్గరున్న సొరంగ మార్గం నుంచి నీటిని తరలిస్తారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ నుంచి కుడి, ఎడమ కాలువలు తవ్వి.. నల్గొండ, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో.. లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తారు.

# మరో 15 ఏళ్లు మాదే అధికారం

(మొదటి తరువాయి)

సందర్భంగామాట్లాడారు. ఏడాది పాటు అద్భుతమైన పాలన అందించామన్నారు. రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. వాటిని త్వరలో అమలు చేస్తామన్నారు. మా ప్రభుత్వానికి ఇప్పటికైతే ఐదుకి 4. 5 మార్కులు ప్రజలు ఇస్తున్నారని వివరించారు. ఈసారి గ్రేటర్‌లో కాంగ్రెస్‌దే హవా ఉండబోతోందన్నారు టీపీసీసీ. లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ళు కాదు రానున్న 10 నుంచి 15 ఏళ్లు సుస్థిరంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని మనసులోని మాట బయటపెట్టారు. విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేట్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు. మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నా మన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఏడాది పాలన హ్యాపీగా ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

# పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్

(మొదటి తరువాయి)

మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా అని నిలదీశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని ఆయనకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం. ఆర్ఆర్ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పట్టణం మధ్య నుంచి రోడ్డు వెళ్లడంతో మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికిగాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి.. బాధితులతో కలిసి ఆర్ఆర్ఆర్‌ను మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్‌మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు.

# మీ పోరాటానికి అండగా ఉంటాం

(మొదటి తరువాయి)

డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరఫున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

(మొదటి తరువాయి)

చుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు

# ఇకపై అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు

(మొదటి తరువాయి)

ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది. ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబిబిఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ అందివ్వనుంది ప్రభుత్వం. ఇందులో పలు తెలుగు ఓటీటీలు కూడా అందుబాటులో ఉంటాయి. మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2096 కి పైగా గ్రామపంచాయతీలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితోపాటు 30 వేలకు పైగా ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీ ఫైబర్ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. తొలి దశలో తెలంగాణలోని పలు జిల్లాలలో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి మీదగా టీ ఫైబర్ ట్రైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఈ తరహా పథకానికి శ్రీకారం చుట్టారు. సాధారణ స్పీడ్ తో పాటు హై స్పీడ్ సేవలను సైతం గ్రామీణ స్థాయి ప్రజలకి ప్రభుత్వం అందించనుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం టి ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు అత్యంత తక్కువ ధరకు ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తొలి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలోని పలు గ్రామాలకు ఈ ట్రయల్ సేవలను అందించనున్నారు%ొ%ఈ నెల 8 న సీఎం రేవంత్ రెడ్డి ఈ సేవల్ని ప్రారంభించనున్నారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు అధికారులు మ్యాప్ రెడీ చేశారు.

# కూటమికి సారథ్యం వహిస్తా

(మొదటి తరువాయి)

చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు.కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయకపోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది. బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి. కూటమి బాధ్యతలు మమతకు అప్పగించాలనే విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించాయి. బంగాల్‌లో బీజేపీని ఆమె ఒంటరిగా, ఎంతో సమర్థంగా నిలువరిస్తున్నారని ఎస్?పీ నేతలు ప్రశంసించారు. కూటమిలో మమతాబెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించనున్నట్లు రౌత్ తెలిపారు.బంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టకుండా చేయటంలో మమత బెనర్జీ విజయవంతం అయ్యారని ఆ పార్టీకి చెందిన నాయకురాలు ప్రియాంక చతుర్వేది ప్రశంసించారు. బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ కూటమికి నేతృత్వం వహించేందుకు సరైన నాయకుడవుతారని ఆర్?జేడీ అభిప్రాయపడింది.


## సంపాదకీయం

## వెలుగులు విరజిమ్మిన ఆ ఇరవైలు

గతం అంటే... అనేకమైన విషయాలు. భవిష్యత్తు లేదా సుదూర సంఘటనలను చూపే ఒక దివ్య దర్పణంబీ అది వర్తమానం యథార్థ స్థితినీ చూపుతుంది. వర్తమానం ఉనికి గతించిన కాలం సమగ్రాకృతి. నాలో నేను, నా భారతదేశం గురించి ఆలోచిస్తూ వర్తమానాన్ని రూపుదిద్దేందుకు ఒకటిగా కలిసిన అనేక గతాల వైపు నా మనో దృక్కులను సారించాను. ఈ అన్వేషణలో మూడు గతించిన దశాబ్దాలు విశిష్టంగా, విలక్షణంగా కనపడ్డాయి. వర్తమాన భారతదేశాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రూపొందించిన ఆ మూడు దశకాలు: 1990లు, 1940లుబీ 1920లు. అసాధారణ రాజకీయ, ఆర్థిక సంఘటనలకు 1990లు కాల వేదిక కాగా కొత్త యుగానికి నాంది పలికిన చరిత్రాత్మక నవోదయాలు 1940ల్లో సంభవించాయి. ఈ రెండు దశకాలతో పోల్చినప్పుడు 1920ల్లో అంత నాటకీయత కనిపించదు. అయినప్పటికీ అవి నవ భారతదేశం ఆవిర్భావాన్ని విస్తృతంగా ప్రభావితం చేశాయి. భారతదేశ ఆధునికతను సృజించి, అభివృద్ధిపరిచిన ఒక కొత్త సంవేదనీయత లేదా రసార్ద్రత ప్రభవించేందుకు ఇరవ-యో శతాబ్ది మూడో దశకం దోహదం చేసింది. ఇప్పుడు 2020ల్లో ఉన్న మనం, ఒక శతాబ్ది దూరంలో, 1920ల్లో భారతదేశం ఎలా ఉంది, ఏమి చేస్తుందో తెలుసుకోవడం సంతోషప్రదంగానే కాకుండా కొంచెం వినోదకరంగా కూడా ఉంటుంది. 1920 దశకాన్ని మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1920లో గుజరాత్ విద్యాపీఠ్‌ను నెలకొల్పడం, 1930లో మహాత్ముడు ప్రపంచ ప్రసిద్ధ దండియాత్ర నిర్వహించడం మధ్య కుండలీకరణం చేయవచ్చు. అలాగే బిఆర్ అంబేడ్కర్ 1920లో మూక్‌నాయక్ ను ప్రారంభించడం నుంచీ 1932లో పూనా ఒడంబడికపై సంతకం చేయడం మధ్య కాలాన్ని కూడా 1920 దశకంగా చేయవచ్చు. ఆగస్టు 1919లో విక్రమ్ సారాభాయి జననం, 1930లో సివి రామన్ కు భౌతిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం లభించడం మధ్య కాలాన్ని 1920 వ దశకం గా కుండలీకరణం చేయవచ్చు. ఆధునిక భారదేశ ఆధ్యాత్మిక నాయకుల విషయానికి వస్తే తొట్ట తొలుత రమణ మహర్షి 1922లో నెలకొల్పిన రమణాశ్రమం ను ప్రముఖంగా ప్రస్తావించవలసి ఉంది. 1926లో అరవిందుడు దివ్యజీవన ప్రపక్తగా ప్రభవించారు. జాతి మేధా, కళా సంవేదనీయతను తీర్చిదిద్దిన అసాధారణ ప్రతిభావంతులు చిన్న పట్టణాల నుంచి ప్రభవించడం 1920ల్లోనే ప్రారంభమయింది. ప్రపంచ ప్రసిద్ధ ఆధునిక భారతదేశ చిత్ర లేఖనకారుల్లో కొంతమంది చిన్న పట్టణాలలోనే జన్మించారు. ఎఫ్ ఎన్ సౌజా 1924లో గోవాలోని శాలిగావ్‌లో జన్మించారుబీ ఎస్ హెచ్.రాజా 1922లో కక్కాయియాలో పుట్టారుబీ వి ఎస్ గయిటోండె 1924లో నాగపూర్‌లోను, త్యేబ్ మెహతా 1925లో కపాడ్‌వాంజ్ లో జన్మించారు. వీరంతా చిత్రకళలో అసాధారణ ప్రతిభావంతులు. వారు సృజించిన వర్ణ శోభిత చిత్రకళారాజాలు దేశంలోనూ, ప్రపంచమంతటా కళాకృతుల సేకరణ కర్తలను, కళాభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ధార్వాడ్ సమీపంలో రోనా అనే పల్లె జనాభా ప్రస్తుతం 25,000. ఒక శతాబ్దం క్రితం ఆ గ్రామంలో కొన్ని వందల మంది మాత్రమే ఉండేవారు. ఇరవయో శతాబ్ది శాస్త్రీయ సంగీతకారులలో మహోన్నతుడు అయిన భీమ్ సేన్ జోషీ 1922లో రోనాలో జన్మించారు. సప్తస్వరాలను లోకోత్తరంగా మంత్రించి ప్రపంచాన్ని సమ్ముగ్ధం చేసి భారతీయ శాస్త్రీయ సంగీతానికి ఒక విలక్షణ గుర్తింపు సమకూర్చిన సంగీతవేత్తలు 1920 దశకం బిడ్డలే. భారతీయ వెండితెర మాంత్రికులలో విశ్వవిఖ్యాతుడు సత్యజిత్ రే 1921లోను, రిత్విక్ ఘటక్ 1925లోను, గురుదత్ 1925లోను జన్మించారు. భారతీయ సంవేదనలను నిర్వచించడమే కాకుండా ప్రపంచంలో భారత్‌కు కీర్తిప్రతిష్ఠలను విశిష్టంగా నిర్మించిన చలనచిత్ర కళాస్రష్టలు వారు. పండిట్ రవిశంకర్ 1920లో జన్మించారు. మధుర గాయకులు హేమంత్ కుమార్ 1920లోను, తలత్ మహమ్మద్ 1924లోను, కిశోర్ కుమార్ 1929లోను, గంధర్వ గాయని లతా మంగేష్కర్ 1929లోను జన్మించారు. భారతీయ సినిమా, ముఖ్యంగా బాలీవుడ్ 1920ల బిడ్డల భుజస్కంధాలపై నిలిచింది. ఇరవయో శతాబ్దిలో చాలవరకు భారతీయ రసభావ రంజిత దృష్టిని ప్రభావితం చేసిన దిలీప్ కుమార్ 1922లోను, దేవ్ ఆనంద్ 1923లోను, రాజ్ కపూర్ 1924లోను జన్మించారు. ఇరవయో శతాబ్ది భారతీయ ఆధునికతను పరిపూర్ణంగా ప్రభావితం చేసిన సాహితీ స్రష్టలు 1920ల్లోనే జన్మించారు. శ్రీలాల్ శుక్లా 1925లోను, మహా శ్వేతా దేవి 1926లోను, ఖుర్రాతులైన్ హైదర్ 1927లోను జన్మించారు. ఇరవయో శతాబ్ది భారతీయుల కళా సంవేదనలను, సాహిత్య అభిరుచులను అనితర సాధ్యంగా ప్రభావితం చేసినవారందరూ 1920ల్లో జన్మించిన వారే. ఎంతోమంది గాయనీ గాయకుల, రచయితల, కళాకారుల, వైజ్ఞానికుల తొలి బాల్యం 1920ల్లోనే గడిచిందన్నది ఒక సత్యం. ఆ రోజుల్లో ఏమి మహత్యం ఉందో గానీ ఆనాటి ఆ బాలలు దాన్ని స్వాయత్తం చేసుకుని తదనంతర జీవితంలో తమ సృజనాత్మక ప్రతిభతో దాన్ని సమున్నతం చేశారు. 1924లో బెల్గాంలో భారత జాతీయకాంగ్రెస్ వార్షిక మహాసభకు మహాత్మా గాంధీ అధ్యక్షత వహించారు. ఐదు సంవత్సరాల అనంతరం 1929లో లాహోర్ లో జరిగిన కాంగ్రెస్ మహాసభ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేసింది. 1920ల్లోనే భారత్ విశాల ప్రపంచానికి సన్నిహితమయింది. 'ప్రపంచపు బాధను తన బాధ'గా స్వాతంత్ర్యసాధనలో నిర్ణయాత్మకంగా ముందంజ వేస్తున్న భారత్ భావించింది. ఇటలీలో బెనిటో ముస్సోలినీ బ్లాక్ షర్ట్స్ దళాల నేర్పాటు చేశాడని, జర్మనీలో అడాల్ఫ్ హిట్లర్ బ్రౌన్ షర్ట్స్ దళాలను జిప్సీలు, యూదులు, కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా సమీకరించాడన్న విషయాలు నాటి మన సామాజిక నాయకులకు బాగా తెలుసు. 1922లో ఐన్ స్టీన్ తన 'ది మీనింగ్ ఆఫ్ రెలటివిటీ' ప్రచురించిన విషయం ఆనాటి భారతీయ విద్యాధికులకు తెలుసు. 1920ల్లో భారతీయ సాహితీ వేత్తలకు అమెరికన్, యూరోపియన్ సాహిత్యవేత్తల కొత్త పుస్తకాలు వెన్వెంటనే అందుబాటులోకి రావడం ఆరంభమయింది. రవీంద్రుని 'రక్తకరాబి'ని స్వాగతించిన విధంగానే అగథా క్రిస్టీ 'ది మిస్టీరియస్ ఎఫైర్ ఎట్ స్టైల్స్' (1920)ను, ఎర్నెస్ట్ హెమింగ్వే 'ఎ ఫేర్ వెల్ టు ఆర్మ్స్' (1929)ను అంతే ఉత్కంఠతో చదివారు. ఐరిష్ మహాకవి డబ్ల్యు.బి.యేట్స్‌కు నోబెల్ పురస్కారాన్ని సాధించిన 'మైఖెల్ రాబర్ట్స్ అండ్ ది డాన్సర్ (1921) ను భారతీయ పాఠకులు అర్థం చేసుకోలేకపోయారు. అయితే భారత్‌తో యేట్స్ మహాకవి మేధో సంబంధాల గురించి మోహినీ చటర్జీ, రవీంద్రనాథ్ టాగోర్ ల ద్వారా వారికి తెలుసు. టి ఎస్ ఇలియట్ 'ది వేస్ట్ ల్యాండ్' (1922), వర్జీనియా ఊల్ఫ్ 'మిసెస్ డల్లో వే' (1925) సమకాలీన భారతీయులను వెన్వెంటనే ఆకట్టుకోలేకపోయాయి.


## ఆ దాడులపై మౌనం ఎందుకు?

ఇటీవల కాలంలో రెండు అంశాలు నన్ను, ఈ దేశంలో లౌకిక తత్వం వర్ధిల్లాలని కోరుకుంటున్న అనేక మందిని విచలితులని చేశాయి. ఒకటి%-% సంఘ్ పరివారీయులు అజ్మీర్ దర్గాపై కేసు వేయడం, రెండవది బంగ్లాదేశ్‌లో హిందూ మత మైనారిటీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఫాసిస్ట్ దాడులపై సంఘ్ పరివారీయులు తప్ప లౌకిక వాదులు గానీ, మత మైనారిటీ హక్కుల లేకేదారులు గాని ఎవరూ స్పందించకపోవడం. రాజస్థాన్‌లో అజ్మీర్ పట్టణంలో 13 వ శతాబ్దంలో నివసించిన మొయినుద్దీన్ ఛిస్తి స్మారకార్థం నిర్మించిన దర్గా అన్ని మతాల ప్రజలకు ఒక దర్శనీయ స్థలం. సూఫీ ఋషి మొయినుద్దీన్ ఛిస్తీ అనంతరం ఆయన శిష్యులు సూఫీయిజాన్ని ప్రచారం చేస్తూ దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించారు. సూఫీయిజం ప్రేమను, సామరస్యాన్ని, సోదర భావాన్ని బోధించే ఒక కల్ట్. అందుకే సూఫీ ఋషుల బోధనలు, సూఫీ సాహిత్యం, సూఫీ భక్తి గీతాలు అన్ని మతాల ప్రజలను ఆకర్షించాయి. వారు మరణించిన తర్వాత ఆయా ప్రాంతాలలో దర్గాలు వెలసి అన్ని మతాల ప్రజలకు దర్శనీయ స్థలాలుగా మారినాయి. జహంగీర్ పీర్ దర్గా, జాన్ పాడ్ దర్గా, పహాడీ షరీఫ్ దర్గా, నిర్మల్ ఘాట్ రోడ్డు మొదట్లో ఉన్న షేక్ సాబ్ దర్గా లాంటివి అనేకంగా తెలంగాణ వ్యాప్తంగా వెలసిన సూఫీ దర్గాలకు హిందువులు, ముస్లింలు, ఇతర మతస్థులు వెళ్ళి మొక్కులు తీర్చుకోవడం చూస్తూనే ఉన్నాము. నిర్మల్ దగ్గర సూఫీ నగర్ పేరుతో దర్గా వద్ద ఒక ఊరు కూడా వెలిసింది. ఈ సహజీవన సంస్కృతే 'గంగా జమునా తేహజీబ్'గా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. అజ్మీర్ దర్గా దేశవ్యాప్తంగా అన్ని మతాల ప్రజలకు మంచి ప్రజాదరణ కలిగిన దర్శనీయ స్థలం. ఆజ్మీర్ దర్గాను సందర్శించిన వారి కోరికలు తీరుతాయని అపార నమ్మకం ప్రజల్లో ఉన్నది. ఆజ్మీర్ దర్గాతో నాకు ఉన్న ఒక అనుభవాన్ని గుర్తు చేయాలని అనుకుంటున్నాను. 2010లో తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకులు, మరికొంతమంది సభ్యులం జస్టిస్ శ్రీకృష్ణ కమిటీకి నివేదిక సమర్పించడానికి ఢిల్లీ వెళ్ళాము. ఆ కార్యక్రమం అనంతరం అందరం కలిసి అజ్మీర్ దర్గా వెళ్ళాము. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే అజ్మీర్ దర్గా మళ్లీ సందర్శిస్తామని మాలో కొందరు మొక్కుకున్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు



కాగానే సంఘం సభ్యులందరూ మళ్ళీ వెళ్ళి తమ మొక్కును చెల్లించుకున్నారు. ఈ దర్గాను సందర్శించి చాదర్ సమర్పించని రాజకీయ నాయకుడు ఈ దేశంలో లేడంటే అతిశయోక్తి కాదు. 13 శతాబ్దంలో అంటే సుమారు 700 ఏండ్ల క్రితం నిర్మించిన అంతటి ప్రజాదరణ కలిగిన ఈ దర్గాను కూడా హిందూ మత ఛాందసులు వదిలిపెట్టలేదు. అజ్మీర్ దర్గా ఒకప్పుడు శివాలయం అని వాదిస్తూ రాజస్థాన్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మదన్ రాథోర్ అజ్మీర్ సివిల్ కోర్టులో కేసు వేసినట్టు, కోర్టు సర్వే నిర్వహించమని ఆదేశాలు జారీ చేసినట్టు వార్తలు చదివి మనసు వికలమయింది. ప్రాచీన భారత ఉప ఖండంలో శైవం, వైష్ణవం మధ్య, వైదిక, బౌద్ధ మతాల మధ్య, మధ్యయుగాలలో హిందు, ఇస్లాం మతాల మధ్య ఘర్షణలు ఉన్నప్పటికీ సమ్మిళిత సహజీవనం ఈ ఉప ఖండంలో శతాబ్దాలుగా కొనసాగుతూ వచ్చింది. ఇస్లాం భారతదేశంలోకి అడుగుపెట్టి సూఫీ ఋషుల ద్వారా దేశంలోని ఇతర ప్రాంతాలకు, తెలంగాణలోకి వ్యాపించింది. తెలంగాణలో ఇది కుతుబ్ షాహిల కాలం కంటే ముందు నుంచి ఉనికిలో ఉన్నది. మిశ్రమ సహజీవన సంస్కృతి హైదరాబాద్ రాజ్యంలో వెల్లివిరిసింది. అందుకు ఉదాహరణ తెలంగాణలో ఘనంగా జరిగే మొహర్రం ఉత్సవాలు. గత యుగాలలో మన దశంలోని వివిధ రాజ్యాల పాలకులు.. హిందువులైనా, ముసల్మాన్‌లైనా.. మతతత్వాన్ని అమలు చేసి ఉండవచ్చు. వైదిక మతాన్ని ఆశ్రయించిన హిందూ రాజులు బౌద్ధ, జైన ఆలయాలను శైవ, వైష్ణవ ఆలయాలుగా మార్చినట్టు చరిత్రకారులు అనేకం గుర్తించారు. తిరుమల బాలాజీ మందిరం ఒకప్పుడు బౌద్ధ ఆరామమని విశ్లేషిస్తూ పుస్తకాలు కూడా ప్రచురితమయినాయి. అట్లాగే ముస్లిం పాలకులు కూడా హిందూ ఆలయాలను కూల్చి, లేదా వాటి పక్కనే మసీదులు కట్టి ఉంటారు. విగ్రహాలను ధ్వంసం చేసి ఉంటారు. కానీ ప్రజలు మాత్రం కలిసి మెలసి జీవించారు. తిరుమల వేంకటేశ్వరుని గుడి తమదేనని బౌద్ధులు కేసు వేస్తే ఎలా ఉంటుంది? తిరుమల గుడిని బౌద్ధులకు అప్పగిస్తారా? ఆదిలాబాద్ జిల్లాలో జైనద్ లో ఉన్న ఒకప్పటి జైన దేవాలయం హిందూ దేవాలయంగా మారింది. ఊరి పేరులోనే జైనం కనిపిస్తున్నది. ఈ దేవాలయంపై జైనులు కేసు వేస్తే జైనులకు అప్పగిస్తారా? రాచరిక వ్యవస్థలో చరిత్రలో జరిగిన అనేక తప్పిదాలను ఈ రోజు తిరగదోడుతూపోతే ఈ దేశంలో మత సామరస్యత చెదిరిపోయి మత వైషమ్యాలు పెచ్చరిల్లి పోవా? ఆజ్మీర్ దర్గా కేసుపై ఎంఐఎం అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు, మత మైనారిటీల హక్కుల కోసం గొంతు చించుకొని మాట్లాడే అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ 'ఇది దేశాన్ని అస్థిరపరచే చర్య' అన్నాడు. ఇప్పుడు మనం ప్రజాస్వామ్య యుగంలో ఉన్నాము. దేశానికి ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాము. భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగ స్ఫూర్తి. మతాచరణ మన వ్యక్తిగతం, రాజ్యాంగాచరణ సామాజికం చేసుకోవలసిన అత్యవసర పరిస్థితి ఇప్పుడు దేశంలో నెలకొని ఉన్నది.

## 30 ఏళ్లలో 4 లక్షల రైతు ఆత్మహత్యలు



సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.మ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి.

# కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు

# నిరుపేదల పాలిట వరం ఎమ్మెల్యే కడియం





**జఫర్గడ్ డిసెంబర్ 7 (తరంగాలు ):** మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు.కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదలపాలిట వరంలాంటివని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. జఫర్గడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 10 లక్షల 46 వేల విలువ గల చెక్కులను, 31 మంది ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన 31 లక్షల 3వేల 596 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉగిసలాడుతున్నప్పటికీ పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అపకుండా అందించడం జరుగుతుందన్నారు. తాను ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరంలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గనికి 750 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు తీసుకువచ్చానని తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలకు 5వేల కోట్ల సీఎం సహాయనిధి చెక్కులను, 5 వెల కోట్ల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ రోజు జఫర్గడ్ మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లుకు



శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను త్వరలో నిర్మించుకోబోతున్నామన్నారు. పేదోడి సొంతింటి కలను సహకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మొదటి ఏడాదిలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు ఇస్తుందన్నారు. నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా పేదలు ఎక్కువగా ఉన్నారని, మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 2500 మంజూరు ఇచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి చూపిస్తుందని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పటిష్టమైన సూచనలు చేయకుండా విమర్శలు చేయడం సరికాదని హితవుపలికారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ 25 లక్షల మంది రైతులకు 21 కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మేము ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారానే ఉద్యోగాలు ఇస్తున్నారని మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నాను పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు ప్రక్రియ పూర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదు. కేవలం కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు ఉన్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగులను అన్యాయం జరిగిందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెట్ బాల్ తెలంగాణ జట్టులో స్థానం




**కేసముద్రం, డిసెంబర్ 7,( తరంగాలు)** నవంబర్ 20 నుండి 25 వరకు మండల లోని కలవల గ్రామంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన నెట్ బాల్ రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక పోటీలలో వరంగల్ ద్వితీయ స్థానం పొందినది ఈ జట్టులో సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొనగా ఇందులోనుండి రాష్ట్రస్థాయి నెట్ బాల్ జట్టులో తెలంగాణ జట్టుకు ఎంపిక కావడం జరిగింది, ఈనెల 11, 12 నుండి 14 వరకు పంజాబ్ రాష్ట్రంలోని తానియాలో జరుగు జాతీయ స్థాయి నెట్ బాల్ లో ఛాంపియన్షిప్ పోటీల కు వెళ్తున్న సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థి ధరావత్ సంజయ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ శ్రావణ్ రెడ్డి, మరియు పిఇటి వెంకటేశ్వర్లు, రాంజీ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని సన్మానించడం జరిగింది.

# చీకటి మయంగా చెన్నూరు మైదానం

**– నెల రోజులుగా వెలగని లైట్లు**

**– అవస్థలు పడుతున్న వ్యాయామ ప్రియులు**



**చెన్నూర్, డిసెంబర్ 07. (తరంగాలు)** చెన్నూరు మున్సిపల్ పరిధిలోని క్రీడా మైదానంలో వ్యాయామానికి స్థానికులు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుంది. నెల రోజులుగా మైదానం లైట్లు వెలగకపోగా, వ్యాయామ ప్రియులు చీకట్లోనే వ్యాయామం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంటుంది. మైదానంలో అక్కడక్కడా గుంతలు ఏర్పడి ఉండడమే కాకుండా, రాత్రి వేళ విషసర్పాలు తిరుగుతుండగా చీకట్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వ్యాయామం చేయాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. వ్యాయామ సమయంలో లైట్లు లేక చీకట్లో తాము పడుతున్న ఇబ్బందులను గూర్చి మున్సిపల్ అధికారులకు వివరించి లైట్లు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ వారు పట్టించుకోలేదని, ఇప్పటికైనా మైదానంలో లైట్లు ఏర్పాటు చేయాలని వ్యాయామ ప్రియులు కోరుతున్నారు.

# కేసముద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఈ సందర్భంగా ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం**





**కేసముద్రం,డిసెంబర్ 07, ( తరంగాలు )** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సీఎం కప్ ను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అమినాపురంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ కబడ్డీ ఆడి ప్రేక్షకులను,క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం కేసముద్రం స్టేషన్కు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గల రైతువేదికలో ప్రజాపాలన ప్రజావ్యత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన గ్రామపంచాయతీ అయినా చంద్రు తండ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ..మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ... మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం 150 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారుప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ నీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది.రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.అలాగే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులుజినుకల సునీత నాగేశ్వరరావు,పింగిలి జ్యోతి,పింగిలి అలేఖ్య లకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, మాజీ జెడ్పిటిసి బండారి వెంకన్న,మర్రి రంగారావు,బండారు దయాకర్, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, వేముల శ్రీనివాస్ రెడ్డి, మరియు అధికారులు ఎంపీడీవో క్రాంతి, తాసిల్దార్ ఎర్రయ్య, ఎస్సై మురళీధర్ రాజ్, రాజీర్, అమీనాపురం పంచాయితీ కార్యదర్శి అశోక్,చంద్రు తండ పంచాయితీ కార్యదర్శి శైలజ మరియు మండల నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, మాజీ వార్డ్ మెంబర్లు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలో పిల్లల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం



**జఫర్గడ్ డిసెంబర్ 7 (తరంగాలు):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశానుసారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అలాగే హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఇకనుండి క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని తెలియజేశారు. కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రతిరోజు స్టడీ అవర్ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల ఏకాగ్రత పెరగడం కోసం ధ్యానం చేయించడం జరుగుతుంది. విద్యార్థుల మానసిక వికాసానికి ప్రతి శనివారం మానవతా విలువలపై అవగాహన కార్యక్రమం తో పాటు ఆటలు కూడా ఆడించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మానసికంగా ఏమైనా ఒత్తిడికి లోనైతే టెలి మానస్ ప్రోగ్రాం ద్వారా (14416) టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మన సమస్యను తెలియజేస్తే ఆ సమస్యకు పరిష్కారాన్ని తెలియజేస్తారని తెలపడం జరిగింది. అదేవిధంగా మాదకద్రవ్యాలకు కూడా ఏమైనా బానిస కావడానికి అవకాశాలు ఉన్నాయని తల్లిదండ్రులు కూడా పిల్లలను గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కొంత అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా పిల్లలు కళాశాలకు రాలేకపోయారు ఇకనుండి తప్పకుండా పంపిస్తామని పిల్లల తల్లిదండ్రులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ సహకారంతో.

## బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన.

బొట్ల నరేష్. శనిగరపు రాజేంద్రప్రసాద్.



**నల్లబెల్లి,07,డిసెంబర్(తరంగాలు):** నల్లబెల్లి మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు చలి తీవ్రత తో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఏ బి ఎస్ ఎఫ్. జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్ర ప్రసాద్ దృష్టికి తీసుకురాగా అట్టి విద్యార్థుల సమస్య పై స్పందించి స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు స్పందించి బీసీ హాస్టల్లో చదువుతున్న 40 మంది విద్యార్థులకు దుప్పట్లు అందించడం అభినందనీయమని ఏ బి ఎస్ ఎఫ్. జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ అన్నారు. విద్యార్థులు దుప్పట్లు ఏర్పాటు చేసిన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ సంక్షేమ అధికారి శంకర్ బీసీ హాస్టల్ సంక్షేమ అధికారి రాజేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి క్రీడాకారులను గుర్తించడానికి సియం కప్ క్రీడలు దోహదపడతాయి



**కేసముద్రం,డిసెంబర్ 7, (తరంగాలు)** అర్పణపల్లి గ్రామస్థాయి సియం కప్ క్రీడలు శనివారం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ రాజు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జరిపే సియం కప్ క్రీడల వల్ల క్రీడా నైపుణ్యం గల ఎంతోమంది క్రీడాకారులు గుర్తింపు పొందుతారని, చదువుతో పాటు విద్యార్థులకు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని, శారీరక దృఢత్వానికి ఆటలు చాలా ఉపయోగపడతాయని తద్వారా మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అర్పణపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడల వల్ల మంచి ప్రతిభ గల క్రీడాకారులకు గుర్తించబడి వారు ఇంకా పై స్థాయిలో ఆడుటకు అవకాశాలు లభిస్తాయని విద్యార్థులతో పాటు వివిధ క్రీడల్లో ప్రతిభ గల యువకులు ప్రభుత్వం నిర్వహించే ఈ క్రీడా పోటీలను ఉపయోగించుకొని తమ ప్రతిభను చాటాడు ద్వారా జిల్లా రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులుగా ఎదిగి తమ సత్తాచాట వచ్చునని ఆటలు క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వంను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులను అభినందించిన గ్రామ పెద్దలు గ్రామస్థాయి సియం కప్ ఆటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు మాజీ సర్పంచ్ గంధసిరి స్వరూప సోమన్న గంధసిరి వెంకన్న చీర వీరస్వామి కారోబార్ కందల రమేష్ కామగోని సారయ్య గంధం సంతోష్ బాలు కంచ శ్రీనివాస్ బూడిగబోయిన అశోక్ సింగని వెంకటేష్ అర్పణపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు యువకులు విద్యార్థులు క్రీడాభిమానులు పాల్గొన్నారు. పిఇటి గంధం రమేష్ ఆటలను ఆడించి సబ్ జూనియర్, జూనియర్ మరియు సీనియర్ మూడు విభాగాల్లో క్రీడాకారులను మండల స్థాయికి ఎంపిక చేయడం జరిగింది.

# ఢిల్లీలో రైతులపై టియర్ గ్యాస్,రబ్బర్ బుల్లెట్ల లాఠీ చార్జి పై సిపిఎం ఆగ్రహం నల్ల ఫ్లెక్సీ తో నిరసన ర్యాలీ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** త్రీ టౌన్ రైతులపై టియర్ గ్యాస్,రబ్బర్ బుల్లెట్ల,లాటి చార్జీలను ఖండించాలని కోరుతూ ఈరోజు సిపిఎం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగుడ్డతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఢిల్లీ శంభు సరిహద్దుల్లో రైతులపై బిజెపి ప్రభుత్వ ఉక్కు పాదం టియర్ గ్యాస్ లాఠీచార్జి చేయడం అదేవిధంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతుల్ని నోరు మెదపనివ్వకుండా వారి ఉద్యమాన్ని ఉక్కు పాదంతో పోలీసు బలగాలతో అనిచి వేస్తున్నాయి కనీసం పంటలకు మద్దతు ధర తోపాటు అనేక రైతు సమస్యలపై పోరుబాట పట్టిన రైతులపై ఢిల్లీ సరిహద్దుల్లో రైతులను అడ్డగించి అరెస్టులు చేసి కొంతమంది జైల్లో పెట్టారు. కొంతమందిపై టియర్ గ్యాస్ ప్రయోగం. రబ్బర్ బుల్లెట్లతో దాడి. లాఠీ చార్జి చేసి రైతుల ఆందోళన చేస్తున్న ప్రాంతాన్ని రక్త మయం చేశారు. ఈ దాడిని ఖండిస్తూ రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ,త్రీ టౌన్ నాయకులు వజనేపల్లి శ్రీనివాసరావు,ఎస్ కే సైదులు,బండారు వీరబాబు,ఎస్ కే ఇమామ్,శీలం వీరబాబు,వేల్పుల నాగేశ్వరరావు,పోతురాజు జార్జి,రంగు హనుమంత చారి ,ఎస్కే మస్తాన్, సారంగి పాపారావు,బండారు సునీత తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు 420 హామీల అమలుకు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు దిక్కు ఎవరు...?





**-ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న ఎమ్మెల్యే,**
**-ముఖ్యమంత్రి పైన 420 చీటింగ్ కేసు పెట్టాలి**
**-మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట ఆర్సి ,07డిసెంబర్ (తరంగాలు):** 6 గ్యారంటీలు 420 హామీల అమలుకు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు దిక్కు ఎవరని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని(420) హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా నర్సంపేట నియోజకవర్గనికి ప్రజలకు జరిగిన మోసాలపై,సిటిజన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న నర్సంపేట నియోజకవర్గం నేడు వెనుకబడటం దురదృష్టకరం అన్నారు. అభివృద్ధి కోసం మార్పు కోసం నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ముఖ్యమంత్రికి,ఎమ్మెల్యేకు సఖ్యత లేనట్టు నటిస్తూ...చీకటి ఒప్పందాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న ఎమ్మెల్యే ,ముఖ్యమంత్రి పైన చీటింగ్ కేసు 420 కేసు పెట్టాలన్నారు. అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిందన్నారు. నర్సంపేటలో అభివృద్ధి సంక్షేమం ఆగిపోయింది కేవలం అవినీతి అక్రమ కేసులు పోలీస్ రాజ్యం మాత్రమే నడుస్తుంది. మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని భయపెట్టలేరన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో పంటలు నష్టపోతే రైతులను ఓదార్చిన నాయకుడు లేడు. ఒక్క రూపాయి కూడా పంట నష్టపరిహారం అందివ్వలేదు ఈ ప్రభుత్వం అని అన్నారు. గతంలో నేను పంట నష్టపరిహారం కింద కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి పార్టీలకతీతంగా రైతాంగాన్ని ఆదుకున్నానన్నారు. అభివృద్ధి కోసం నేను తీసుకువచ్చిన నిధులను






జీవోలను దొంగ జీవోలు అని నాపై పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టారు కదా ఇప్పటివరకు ఏం చేశారు. ఎందుకు తేల్చలేక పోతున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నేను తీసుకొచ్చిన నిధులను సొంత కాంట్రాక్ట్ సంస్థతో పనులు చెపిస్తున్నాడు. ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా ప్రతి గిరిజన తండాకు మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లను మంజూరు చేపిస్తే వాటన్నింటినీ రద్దుచేసి ,పనులను ఆపివేయడం జరిగింది. కేవలం లాభాల కోసం తన సొంత కాంట్రాక్టర్ సంస్థలతో మళ్లీ టెండర్లు పిలిపించుకోవడం జరిగింది. గిరిజనుల ఓట్లతో గెలిచిన శాసనసభ్యుడు తండాల రోడ్లను రద్దు చేస్తూ స్వయంగా లేఖ రాయడం దురదృష్టకరం అన్నారు. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పలు గ్రాంట్ .సి ఆర్ ఆర్. ఎం ఆర్ ఆర్, పి ఎం జె ఎస్ వై. ల ద్వారా అనేక నిధులను నియోజకవర్గానికి మంజూరు చేయించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశల ప్రారంభోత్సవంలో నన్ను అరెస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీకి సిగ్గు అనిపిస్త లేదా అంత పెద్ద దవఖాన నిర్మాణానికి సహకరించిన దొడ్డమోహన్ రావు నర్సంపేటలో 20ఎకరాలు స్థలం కొనివ్వడం జరిగింది నన్ను ఎలాగో అవమానించారు. కనీసం దొడ్డ మోహన్ రావు కి శాలువా కప్పని సంస్కారహీనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని అన్నారు. అన్ని డిపార్ట్మెంట్లు పనిచేయడం లేదు కరెంట్ విషయంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఆర్ ఎఫ్ ఓ ఆర్. పట్టాలకు రుణం తీసుకోవాలన్న లంచం ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. 7కోట్ల రూపాయిలు నిధులు తీసుకొచ్చి ఎస్ డి ఎఫ్. నిధుల నుండి ఆర్ ఎఫ్ ఓ ఆర్. ఏరియాల గిరిజనులకు ఉచిత కరెంట్ , మరియు ట్రాన్స్ఫార్మర్ల కోసం ఈ నిధులు తీసుకువచ్చాను ఒక్కసారైనా సమీక్షించావా అని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేశాము మంజూరు అయినటువంటి ఇండ్ల వివరాలను పక్కన పెట్టాలని కొంతమంది అంటున్నారు. దీనిపై న్యాయవ్యవస్థను ఆశ్రయించామని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో నెంబర్ 346 ద్వారా రూ. 75 కోట్లతో ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గానికి వ్యవసాయ యాంత్రీకరణ ప్రాజెక్టును తీసుకురావడం జరిగింది. అందులో రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మిగతా రూ. 59 కోట్ల నిధులు వెనుకకు పోవడం దురదుష్టకరం దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి లేఖ రాయడం జరిగింది.

**-ఈ ప్రాజెక్టు ద్వారా 6 వేల మంది రైతులు లబ్దీపొందారు.**

రైతులకు ఉపయోగపడే ఈ సబ్సిడీ పైలెట్ ప్రాజెక్టును ఆపేశారు వీటితో పాటు ఎస్ డి ఎఫ్. గ్రాంట్ కింద (వి.వో) మహిళా కమ్యూనిటీ భవనాలు, కల్వర్టులు, చర్చీలు, మజీద్ ల మరమ్మత్తు పనులు మొదలగునవి గాను మంజూరైన రూ.44 కోట్ల నిధులను నిలిపివేయడం నియోజకవర్గ అభివృద్ధిని నిరోధించడమే అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓడి సి ఎం ఎస్. చైర్మన్, ఆర్ఎస్ఎస్. మాజీ డైరెక్టర్,జెడ్పి వైస్ ఛైర్మన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, పట్టణ అన్ని ,మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు,మాజీ ఎంపీపీ,జడ్పీటీసీ,లు ప్యాక్స్ ఛైర్మెన్లు, కౌన్సిలర్స్, , వార్డు అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్లు, గ్రామపార్టీఅధ్యక్షులు, నాయకులు,పార్టీ శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు





**తరంగాలు న్యూస్ చెన్నారావుపేట** ముఖ్య అతిథులుగా హాజరైన చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణిశారీరక ,మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణక్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యంఎంపీడీవోశ్రీవాణిచెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయినాయి. హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. బాలకృష్ణ, చెన్నారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ యువతలో సామూహికతను, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు గ్రామస్థాయిలో సీఎం క్రీడా పోటీలు నిర్వహించనున్నారని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మరియు మానసిక స్థితి మెరుగు పడుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభను గుర్తించి వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడం సీఎం కప్ క్రీడల ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ పోటీలు నాలుగు దశలుగా జరుగుతాయని గ్రామ స్థాయి పోటీలు: డిసెంబర్ 7-8 తేదీల్లో,మండల స్థాయి పోటీలు: డిసెంబర్ 10-12 తేది లలో,జిల్లా స్థాయి పోటీలు డిసెంబర్ 16-21 తేది లలో అనంతరం రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ క్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యం సాకారమవుతుందని, ప్రతిరోజు గంటపాటు విద్యార్థులు, యువకులు క్రీడలకు తమ సమయాన్ని కేటాయించాలన్నారు. సెల్ ఫోన్ గేమ్ లకు స్వస్తి చెప్పాలని, శారీరక మానసిక వికాసం పెంపొందించే క్రీడలపై దృష్టి సారించాలన్నారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులకు తమ పాఠశాలలో క్రీడా పీరియడ్ ఉంటుందని, గత రెండు నెలల్లో 12 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి వెళ్లారని తెలిపారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషు మియా, పరికి మధు, ఉప్పరపల్లి హై స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఉప్పరపల్లి హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో క్రీడలను నిర్వహించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది





**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**జఫర్గఢ్ డిసెంబర్ 7 (తరంగాలు ):** మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం మాచిరెడ్డిగూడెం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే 20 లక్షలతో తీగారం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనము , 18 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు.ముందుగా ఉప్పుగల్ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయముతో ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ హాయంలో చేసిన రోడ్ల అభివృద్ధి శంకుస్థాపనలకే పరిమితమైపోయిందని విమర్శించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రోడ్ల నిమిత్తం మరిన్ని నిధులు తీసుకొచ్చి..ఎక్కడ కూడా రోడ్ల ఇబ్బందులు లేకుండా సస్యశ్యామలం చేస్తానని అన్నారు. త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు కడుతూనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల పంటల మాఫీని చేసిందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 55 వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలను అందజేసి అండగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది ఒక్క చుక్కనీరు కూడా ఎత్తిపోయే లేదన్నారు. అయినప్పటికీ రికార్డు స్థాయిలో 66 లక్షల 70 వేల ఎకరాల వరి సాగు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రోత్సాహానికి ఇది నిదర్శనం అన్నారు. ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పండించిన సన్నాలకు క్వింటాకు 500 బోనస్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు గత పదేళ్లుగా తెలంగాణకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రైతులకు కేవలం ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి గత ప్రభుత్వం ఐదేళ్ల సమయం తీసుకుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలోనే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని తెలిపారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని ప్రజలు గమనించాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, మావిచి ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, జిల్లా కిసాన్ సెల్ రైతు కోఆర్డినేటర్ పో రెడ్డి సత్యనారాయణ రెడ్డి ,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులుమోహన్ రావు, ఎడ్ల వెంకట్ స్వామి, సుధాకర్ బాబు, రాజేష్ నాయక్, కృష్ణమూర్తి,అశోక్, మొగిలి జైపాల్ రెడ్డి, అశోక్ మార్కెట్ డైరెక్టర్లు బాబు, సురేష్ మండల యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, శంకరయ్య మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**-ముఖ్యమంత్రి కప్ పోటీలను ప్రారంభించిన కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ,చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించి, జాతీయ,అంతర్జాతీయంగా పేరొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1 సంవత్సరం పాలన పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నది. దానిలో భాగంగా శనివారం పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలను మండలంలోని పంచాయతీ స్థాయి పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నది. శనివారం క్రీడా పోటీలను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామస్థాయి నుండి దేశస్థాయిలో ఆడటానికి నైపుణ్యం పొందాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి,వారికి తగు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి అంతర్జాతీయంగా గుర్తింపు పొందేలా చర్యలు తీసుకుంటున్నారని కొత్వాల అన్నారు. వాలీబాల్ పోటీ ప్రారంభించిన కొత్వాలఈ సందర్భంగా కొత్వాల వాలీబాల్ ని కొట్టి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని,వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎన్.పరంధామరెడ్డి, తహసీల్దార్ జి.వివేక్, ఎంపీడీవో బి.నారాయణ, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, ఏపీవో రంగా,ఏపిఎం రాంబాబు, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు మెలిగే మహేష్, పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,బండి నాగరాజు,ఉండేటి శాంతివర్ధన్,పాకలపాటి రోశయ్యచౌదరీ,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే మూడో లైన్ నిర్మాణముతో నిర్వాసితులైన 48 డివిజన్ ప్రజలు

**-సారథి నగర్ ప్రాంతంలోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసుల ఆవేదన**

**-మంత్రి తుమ్మల కి వినతి**

**-సానుకూలంగా స్పందించిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మూడవ పట్టణ ప్రాంతంలోని 48 డివిజన్ సారధి నగర్ లోని అంబేద్కర్ నగర్ ప్రాంతంలో కడు బీదవారు రోజువారి కూలీ వేతనంతో అనేకమంది గృహాలను ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో రైల్వే శాఖ మూడో లైను నిర్మాణముతో వారి గృహాలను తీసివేస్తూ రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయంతో వారి జీవితాలు రోడ్డున పడిన పరిస్థితి,గృహాలు కోల్పోతున్న బాధితులు ఈరోజు సారధి నగర్ అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి వచ్చిన గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి వినతిపత్రం ఇచ్చి రైల్వే శాఖ అధికారులతో సమాలోచన చేసి మా యొక్క గృహాలకు అనుగుణంగా కొత్త గృహాలను ఇప్పించాలన్న వారి ఆవేదనను డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు తో విన్నవించుకున్న సందర్భంలో వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యపై తగు సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చి వారిలో మనోధైర్యాన్ని కల్పించడం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ కౌన్సిల్ వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు షేక్ బాబా డివిజన్ బాధ్యులు జీ.వి. కిషన్ నాయక్ అంబేద్కర్ నగర వాసులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం.



**నర్సంపేట ఆర్సి, 07 డిసెంబర్ (తరంగాలు):** దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామ యువజన నాయకులు కోలుగూరి సుమంత్ తండ్రి కీ"శే"కోలుగూరి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మరణించాడు శనివారం శ్రీను దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై నివాళులర్పించారు అతడి కుటుంబానికి 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎర్రెల్ల బాబు. ,చెన్నూరి కిరణ్ రెడ్డి ,మట్ట రాజు ,డ్యాగం శివాజీ ,దంజ్య నాయక్ ,మదాసి సాంబయ్య ,కోతి మమత ,వేముల ఇంద్రదేవ్ ,ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి ,రేవూరి వెంకట్ రెడ్డి ,పెండ్లి వెంకటేశ్వర్లు ,మట్ట రమేష్ ,పొదిల్ల నరేష్ ,బొమ్మినేని భరత్ రెడ్డి ,కొత్తకొండ రవివర్మ ,అజ్మీర తిరుపతి గారు,కోరె రాజేష్ ,జంగిలి నగేష్ ,సుకినె నాగరాజు ,బండారి ప్రకాష్ ,గన్నా ప్రమోద్ ,పోడేటి వినోద్ ,ఇజ్జగిరి నరేష్ ,గోవింద్ మురారి ,కూరతోట సురేష్ ,గోరకంటి నవీన్ ,కర్ణాకర్ ,భాస్కర్ బంధంపెల్లి,భాస్కర్ మంథపెల్లి,లింగాల మధుకర్ ,సాయి ,పొదిల్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పూర్తి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు**

**-పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి తో కలిసి పనుల పరిశీలన**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :** సంక్రాంతి నాటికి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణం పూర్తవుతుందని ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి శనివారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి ఆదేశాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో మార్కెట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, అంబటి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**తరంగాలు న్యూస్ చెన్నారావుపేట** శనివారం రోజున చెన్నారావుపేట మండలంలోని,లింగాపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యదికారి డి ఆర్ జె మంజిలాల్ పి వి సి చేన్నరావుపేట, గార్లు హాజరై ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్య శాలల్లో మరియు గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని ఈ యొక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ శిబిరంనకు శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 124 పశువులు రాగా 51ఎదుకు రాని, 44 దూడలకు నట్టల నివారణ మందులు 4 కృత్రిమ గర్భధారణ 12గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేసారు,ఈశిబిరంనకుగోపాలమిత్ర సూపర్వైజర్ఎండి.జహంగీర్ వి . ఏ.రాజుగోపాలమిత్రులు బి.మధుకర్ ఏ.రమేష్ బి.లక్ష్మీనారాయణ, కె.ప్రసాద్, సిహెచ్ ప్రసాద్ . కె రాజకుమార్, పాడి రైతులు , తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# కలెక్టరేట్‌లో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ (కలెక్టరేట్) ఉద్యోగుల సౌకర్యార్థం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కలెక్టరేట్ లో పనిచేయుచున్న వివిధ శాఖల ఉద్యోగుల కొరకు ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుచేసినట్లు,చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే,ఇట్టి ప్రథమ చికిత్స కేంద్ర సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య అధికారిణి డా. డి. కళావతి బాయి,జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి,కలెక్టరేట్ ఏవో అరుణ,అన్ని విభాగాల ప్రోగ్రామ్ అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో కొండచిలువ హల్ చల్

### ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుడు స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
మధిర పట్టణం లో వైరా రోడ్డు జిలుగుమాడు గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై భారీ కొండచిలువ ప్రత్యక్షమవడంతో వాహనదారులు, ప్రజలు,భయాందోళనకు గురయ్యారు. స్థానికులు ఆర్కే ఫౌండేషన్ స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ కు తెలియజేయగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై ఉన్న కొండచిలువను అతి చాకచక్యంగా బంధించి తిరిగి అడవిలోనికి వదిలివేశారు. మధిర ఖమ్మం ప్రధాన రహదారి కావటం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో పాము ను చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురవ్వగా.. తక్షణం స్పందించి కొండచిలువను రక్షించిన స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణను పలువురు అభినందించారు.

# మెగా పేరెంట్స్ మీటింగ్....

**ఎటపాక: తరంగాలు**



మండల పరిధిలోని చెన్నం పేట ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల జిపిఎస్ (టి డబ్ల్యూ) చంద్రం పాలెం పాఠశాలలలో మెగా పేరెంట్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చెన్నంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూసం శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రులను పూల బొక్కెలతో పాఠశాలకు ఆహ్వానించడం జరిగింది. తరువాత విద్యార్థుల తల్లిదండ్రులకు హెూలిస్టిక్ ,హెల్త్ కార్డులను ఇచ్చి వాటి మీద వ్యక్తిగతంగా విద్యార్థుల ప్రగతి, సమస్యల పై చర్చించిన తర్వాత తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ప్రభుత్వం పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలను తల్లిదండ్రులతో మాట్లాడించడం జరిగింది. తదనంతరం తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించి, ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు ఆదర్శవంతులు గురించి మాట్లాడడం జరిగింది. సహెూపాధ్యాయురాలు సునీత గారు సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాలు వలన విద్యార్థులకు జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది .జిపిఎస్ (టి డబ్ల్యూ ) చంద్రంపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయల తులసి గారు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని విద్యార్థులు వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో మంచిగా చదివి తల్లిదండ్రులకు ,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు చెప్పారు. విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీలు పెట్టి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. చివరిగా సహా పంక్తి మధ్యాహ్న భోజనం తో కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల %వీజ% చైర్మన్ ఇర్ప జయమ్మ ,వైస్ చైర్మన్ ఉయిక కుమారి, కంగాల అశ్విని, పూనెం శోభారాణి, చంద్రకళ, కమల, సమ్మక్క,రాణి ,సునీత, మహేశ్వరి, గుండి పద్మ, కోర్స తిరుపతమ్మ ,కోర్సు సుమలత , సోడే మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం



-బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తరంగాలు న్యూస్ నర్సంపేట అర్సీ**
కాంగ్రెస్ గ్యారెంటీ ల గారడీని, 6అబద్దాలు.. 66మోసాలు, 420 హామీలను ఎండగడుతూ, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలలు ప్రజలకు తెలిసేలా బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశానుసారం, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ సూచన మేరకు యాత్ర ప్రాముఖ్ కట్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గంలో దుగ్గొండి మండలం గిర్నిబావి నుండి వయా దుగ్గొండి మండల కేంద్రం, నల్లబెల్లి మండల కేంద్రం మీదుగా నర్సంపేట పట్టణం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ మరియు నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ముఖ్య అతిథిలుగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.నర్సంపేట పట్టణం అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం మోసపూరితంగా ఆచరణ సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి గెలిచిన కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేసేలా బీజేపీ పార్టీ చేసిందని, వందల కొద్ది హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మాత్రం కేవలం ఆరు హామీల మాట జపిస్తుందని, ఆరు హామీలు కాదు ఇచ్చింది 420 హామీలు అంటూ, కాంగ్రెస్ పార్టీ అనుకోకుండా ఇచ్చిందో లేదా తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు నిర్ణయించి ముందే డిసైడ్ అయిందో తెలవదు కానీ మోసానికి మారుపేరుగా నిలిచే 420 నంబర్ తీరుగా ఈ హామీలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యక్రమాలు ప్రారంభించాలని... కేవలం సాగదీసే ప్రక్రియలకు పాల్పడకుండా, మాటకు కట్టుబడి ఉండి హామీలను నెరవేర్చాలని డిమైండ్ చేశారు. కేవలం 420 హామీలు ఇచ్చి నర్సంపేట ప్రజలను మోసం చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పైన ఒత్తిడి తీసుకొస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, యాత్ర ప్రాముఖ్ తడక వినయ్, జిల్లా కార్యదర్శి తడుక అశోక్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్, యువ మోర్చ జిల్లా జనరల్ సెక్రెటరీ దయాకర్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు దుంక దువ్వ రంజిత్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, అలాగే వారితో పాటు యువమోర్చా నాయకులు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం





- -రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిన కెసిఆర్
- -2 లక్షల రుణమాఫీతో దేశం దృష్టి సారించిన తెలంగాణ
- -మూసి అభివృద్ధితో హైదరాబాద్ కు మరింత ఖ్యాతి
- -అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- -లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తాం
- -బిజెపి బిఆర్ఎస్ ఒకటే
- -ఆ రెండు పార్టీలు కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం
- -6 గ్యారంటీల అమలుతో రాష్ట్రం మరింత అభివృద్ధి
- -మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,
- -కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత..కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్..



**కూకట్ పల్లి తరంగాలు**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ కమిటీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో టెంపుల్ బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయోత్సవ సభా కార్యక్రమానికి హరివర్ధన్ రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత.. కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అయితే గత ప్రభుత్వం కేసీఆర్ హయంలో ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు. ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీలు ఏకమై అడ్డుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశం దృష్టిని ఆకర్షించింది అన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఒక్కటేనని చీకట్లో ఒప్పందాల కుదుర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సర్వతో ముఖాభివృద్ధికి కృషిలో భాగంగా మూసి ప్రక్షాళనతో హైదరాబాద్ నగర ఖ్యాతిని పెంచడంతో పాటుకార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత రంగారెడ్డి, నల్గొండ జిల్లా రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపడితే బిజెపి బీఆర్ఎస్ లు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మూసి అభివృద్ధి ప్రక్షాళన ఆగదని అన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రంలో ఉన్న నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల దురుద్దేశ పూరిత విమర్శలకు ఆకర్షితులై వారి మాటలు నమ్మితే నష్టపోతారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో.... టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణా రాజ్ పుత్, ఫణీంద్ర కుమార్, సంజీవరావు, మేకల మైకల్, పొడుగు అప్పారావు, సంధ్య, రేష్మ, జోజమ్మ, 114 డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంగస్వామి, శివ చౌదరి, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు,బచ్చు మల్లీ మల్లి, బాల్నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోను, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# వెలమ కులస్తులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరమైనవి

**-మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నప్పుడే ఇలాంటి ప్రస్తావని ఎందుకు వస్తుందో**

**-వెలమ కులస్తులపై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండించిన మాధవరం రంగారావు**

శేరిలింగంపల్లి తరంగాలు

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య వెలమ కులస్తులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు స్పందిస్తూ చాలా బాధాకరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసిన ముఖ్యమంత్రులు ఎవరు కూడా కులాల ప్రస్తావనికి తీసుకురాకుండా అన్ని కులాల ప్రజలందరూ సమానమే అని పరిపాలనా మీద దృష్టి పెట్టి వారికి తోచిన విధంగా అభివృద్ధి చేసి ఎలక్షన్ అప్పుడు చేసిన అభివృద్ధి చెపుతూ చేయబోయే అభివృద్ధిని మేనిఫెస్టో ద్వారా పెట్టి ప్రజల దగ్గరికి వెళ్లి ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజల దీవెనలు అడిగేవారు మరి ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా చాలాసార్లు చాలా కులాల గురించి అవహేళన చేస్తూ మాట్లాడేవారు. ఆయన ధైర్యం చుసుకొని ఈరోజు షాద్ నగర్ శాసనసభ్యులు శంకరయ్య రెచ్చిపోయి వెలమ కొడుకుల్లారా అని చెప్పి వెలమ కులస్తులను చంపేస్తానని నిన్న సోషల్ మీడియా ద్వారా చూడడం జరిగింది. మీ కాంగ్రెస్ పార్టీలో కూడా వివిధ కులాల వారు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు ఇలాంటి ప్రస్తావని ఎప్పుడు రాలేదు మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నప్పుడే ఇలాంటి ప్రస్తావని ఎందుకు వస్తుందో ప్రజలందరూ కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని, మరి ఇలా మాట్లాడిన శాసనసభ్యులు శంకరయ్య ని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్ గానీ ముఖ్యమంత్రి కి ఈ మాటలు వెనుక



ఏమి సంబంధం లేకపోతే ఆయన మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. లేకపోతే ప్రజలకి శాసనసభ్యుల మీద గాని శాసనాలు చేసే అసెంబ్లీ మీద గాని పూర్తిగా నమ్మకం పోయి రాబోయే రోజుల్లో ఎలక్షన్స్ అంటేనే ఓటింగ్ కి రాకుండా ఉండే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని మతాలను వారిని అన్ని కులాల వారిని కలుపుకొని రాను అనుకున్న తెలంగాణను తీసుకొచ్చిన తర్వాత కూడా అన్ని మతాలవారికి, కులాల వారికి స్థలాలు, భవనాలు, కట్టించి అన్ని రకాలుగా అన్ని కులాలలో ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాలని పథకాలు కూడా పెట్టిన కేసీఆర్ నీ ఉద్దేశించి ఈరోజు వెలమ కులస్తులని దూషించారా ఎమ్మెల్యే శంకరయ్య చెప్పాల్సిన అవసరం ఉందనీ అన్నారు.

# భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్...

కొత్తగూడెం: తరంగాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా శక్తి భవన సముదాయాల నిర్మాణం కోసం లక్ష్మీదేవిపల్లిలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో కేటాయించిన స్థలాన్ని ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. అక్కడ చేపట్టబోయే నూతన భవన నిర్మాణ పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# ఆధ్యాత్మిక అమోఘం...
# సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం......!

**-వేకువ జాము నుండే సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయంలో మహిళా భక్తుల కోలాహలం..**

**-భక్తులకు సేవలందించిన "మాగంటి" కుటుంబం....**

**-శివనామ స్మరణంతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం......**

భద్రాచలం : తరంగాలు

ఆధ్యాత్మిక అమోఘం అనిపించేలా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగల కమనీయంగా సాగింది. శనివారం భద్రాచలం పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శతభి నక్షత్రం కన్య లగ్న ముందు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా వందలాదిమంది భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక చింతతో భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఉదయం 5 గంటలకే మేలుకొలుపు సేవ అనంతరం స్వామివారికి భక్తుల సమక్షంలో రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అష్టోత్తర నామార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించి నాగదేవతల వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు. మధ్యాహ్నం నుండే కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను ప్రారంభించి స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి సాయంత్రం 5:30 నిమిషాలకు బ్రాహ్మణ



సంప్రదాయ బద్ధంగా మంత్రనామ జపాలతో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు భైరవ బొట్ల వెంకటరత్నం ఆచార్యులు జరిపించారు. నాలుగు పడగల ఈశ్వర రూపంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవం అంటే ఈ ప్రాంత భక్తులకు అత్యంత ప్రీతికరమైన ఉత్సవంగా భావిస్తారు. ఈ తరుణంలో గతం కంటే సంవత్సరం సంవత్సరానికి కల్యాణ మహోత్సవాన్ని తిలకించే భక్తుల సంఖ్య నానాటికి పెరుగుకుంటూ వస్తుంది. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు.

**భక్తులకు సేవలందించిన మాగంటి కుటుంబం...!**

శ్రీ వల్లి దేవ సేన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని పునర్మించిన నాటి నుండి ప్రతి సంవత్సరం జరిగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపించడం మాగంటి కుటుంబానికి ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను మాగంటి సూర్యం కుటుంబ సభ్యులే ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా మాగంటి సూర్యం కుమారులైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ దంపతులు మాగంటి రమేష్ బాబు దంపతులు ఉదయం నుండి ఆలయం వద్దకు చేరుకునే భక్తులకి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఆలయ వద్దకు చేరుకోగా వచ్చిన ప్రతి భక్తుడికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేపట్టారు. మాగంటి సూర్యం మనవడైన మాగంటి సాయి సూర్య సైతం ఉదయం నుండే ఆలయ పరిస ప్రాంతాలలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలలో వాహనాలు రాకుండా ట్రాఫిక్ పోలీసు వాళ్ళు ఆంక్షలు విధించారు.

# తిమేపాస్ కెమికల్ డ్రోన్ యంత్రం సహాయంతో దోమ గుడ్లు దోమలు లార్వ దశలోనే అరికట్టవచ్చు

శేరిలింగంపల్లి తరంగాలు

ఆల్విన్ కాలనీ 124డివిజన్ పరిధిలోని గురుగోవింద్ సింగ్ నగర్ లోని పరికి చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు దోమల బెడద సమస్య ఎక్కువగా ఉందని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కోసం పరికి చెరువులోని తిమేపాస్ కెమికల్ డ్రోన్ యంత్రం సహాయంతో పిచ్చకారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు తిమేపాస్ కెమికల్ డోన్ యంత్రం సహాయంతో పిచ్చకారి చేయడం వలన చెరువులో ఉన్నటువంటి



దోమ గుడ్లు దోమలు లార్వ దశలోనే అరికట్టవచ్చు అన్నారు. కాబట్టి ప్రజలు కూడా తమవంతు బాధ్యత వహించి మన ఇంటి పరిసరాలు ఇంటి బయట లోపల ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు వారానికి ఒకసారైనా నీటి నిల్వలను తనిఖీ చేసుకోవాలన్నారు నీటి నిల్వల పాత్రలపైన ఎల్లప్పుడూ మూతలు ఉంచలని చెప్పారు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ మీ ఇంటి దగ్గరికి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలని అన్నారు. చెత్తను కూడా వీధుల్లోనూ కాలువలోను చెరువుల్లోనూ వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాడుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి లో భక్తిశ్రద్ధలతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం



జ్యోతి నగర్, 7 డిసెంబర్ :తరంగాలు

శనివారం సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగ ఎన్ టి పి సి, పి టి ఎస్ వైకుంఠపురం లోని హరి హర దేవాలయం ప్రాంగణంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. మార్గశీర్ష మాసంలో శుక్ల పక్షంలో వచ్చే షష్ఠీ తిథికి సుబ్రహ్మణ్య షష్ఠి అని పేరు అని వేదపండితులు వామన శర్మ మాట్లాడుతు అన్నారు. శివపురాణంలో వేదవ్యాసుడు, నందీశ్వరుడికి షష్ఠి రోజు కుమారస్వామి ఆవిర్భావ ఘట్టం శ్రవణం చేయడం వల్ల ఎటువంటి సత్ఫలితాలు కలుగుతాయో వివరించారు. ఈపూజా కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, అయ్యప్ప దేవాలయ మెంబర్ పొలినేని సంపత్ రావు, అయ్యప్ప స్వాములు యార రాము స్వామి, వేణు గోపాల్ స్వామి , భరత్ స్వామి, రజనికాంత్ స్వామి, సూర్య స్వామి తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ దృష్టికి కాలని సమస్యలు...



భద్రాచలం: తరంగాలు

భద్రాచలం అయ్యప్ప కాలని వాసులు శనివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను కలిసి వారి సమస్యలు గురించి వివరించారు. కాలనీలో ఇంటింటి సర్వే గురించి అలాగే కాలనీలో ఇళ్ళు తీసేస్తామని రెవిన్యూ అధికారులు కాలనీ గల్వాసులను భయాందోళనకు గురి చేస్తున్నారు అని తెలియజేశారు. మాకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కాకుండా ఇంటి స్థలము మంజూరు చేస్తే ఇళ్ళు నిర్మించుకుంటాము తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే నేను మీకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

# తహసిల్దార్ అతి ఉత్సాహం

**పేదలకు అందని డబల్ బెడ్ రూమ్ ఇల్లు మేకల లత**



భద్రాచలం: తరంగాలు

స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ ఉద్దేశించి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.... భద్రాచల పట్టణంలో అనేకమంది నిరుపేదలు ఇల్లు లేక అద్దెలు కట్టలేక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు అని ఏ ప్రభుత్వ వచ్చిన పేదలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కట్టించిన 88 డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అధిక శాతం ఆర్థికంగా ఉన్న వాళ్లకు తమకు అనుకూలమైన వాళ్లకు ఇల్లు ఇవ్వడం జరిగిందని, రెండో సారీ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో కూడా పేదలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ఇంద్రమ్మ ప్రభుత్వం అంటే పేద ప్రజలకు సొంతింటి కలను దూరం చేయడమేనని అని, గతంలో మనుబోతుల చెరువు ప్రాంతంలో పేద ప్రజలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడిసె వాసులకు గత తహసిల్దార్ గత ఆర్డిఓ ఇచ్చిన హామీలు నీటి మీద రాత లేనా అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత తహసీల్దార్ శనివారం నామమాత్రంగా గ్రామసభ నిర్వహించుకొని అతి ఉత్సాహం ప్రదర్శించారని దుయ్యబట్టారు. తహసీల్దార్ తీసుకున్న నిర్ణయం పేద ప్రజల సొంతింటి కల గానే మిగిల్చే ప్రయత్నం అని, చేస్తున్న పేదల వ్యతిరేక విధానాన్ని మహాజన మహిళా సమైక్య తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తహసీల్దార్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే మాజీన మహిళా సమైక్య ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ మహిళ సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గద్దల కృష్ణవేణి, పట్టణ నాయకురాలు బొమ్మన వేణి జ్యోతి, దేపాక నాగదుర్గ, రావుల నిర్మలమ్మ, దుబ్బల కళావతి, మడకం సత్తిబాబు, మాట్ల సంపత్ బుర్ర నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ



**తరంగాలు డిసెంబర్ 07 శేరి లింగంపల్లి**
షాబాద్ మండలం లక్ష్మరావు గూడా లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. అన్నదాన ప్రభువు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కుటుంబ సమేతంగా పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ మహా పడి పూజకు ముఖ్య అతదిలుగా చేవెళ్ల శాసనసభ్యులు సభ్యులు కాలే యాదయ్య మరియు రంగా రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , తిమ్మారెడ్డిగూడ మాజీ సర్పంచ్ పాండు , గురు స్వామి ఉమా మహేశ్వర రెడ్డి మరియు సన్నిధానం స్వాములు, పెద్ద సంఖ్యలో భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




**తరంగాలు డిసెంబర్ 20 శేరిలింగంపల్లి**
మియాపూర్ 108 డివిజన్ కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రేస్ ప్రజా పాలన1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మదీనగూడలో శ్రీకృష్ణ యువజన సంఘం, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన వేడుకల్లో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, మహిళల భద్రత మరియు పిల్లల రక్షణ నివారణ వంటి కీలకమైన అంశాలపై విద్యార్థులకి దిశ,నిర్దేశం చేశారు . ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల కార్యకర్తలు, యువకులు, వృద్ధులు, పాఠశాల విద్యార్థులు,మహిళలు చురుగ్గా పాల్గొనడం నిజంగా స్ఫూర్తిదాయకమన్నారు.

## గోల్డ్ డైమండ్స్ పోస్టర్ ను లాంచ్ చేసిన బిగ్ బాస్ 2 సీజన్ విన్నర్ కౌశల్



**తరంగాలు డిసెంబర్ 07 శేరి లింగంపల్లి**
కొండాపూర్ మలబార్ గోల్డ్ డైమండ్ జ్యువెలరీ ని ప్రారంభిన బిగ్ బాస్ విన్నర్ కౌశిల్ వారి సతీమణి చేతుల మీదుగా ప్రారంభించారు కౌశిక్ మీడియాతో మాట్లాడుతూ గోల్డ్ డైమండ్స్ ప్రోడక్ట్ మ చేతుల మీదగ లాంచ్ చేయడం మాకు చాలా సంతోషంగా ఉంది ప్రారంభోత్సవం మా చేతుల మీదుగా ప్రారంభించినందుకు ప్రారంభించిందుకు మాకు చాలా సంతోషంగా ఉంది 06 డిసెంబర్ నుండి 15 డిసెంబర్ 2024 వరకు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు అతి పెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ బ్రైడల్ జ్యువెలరీ పోని మలబార్ గోల్డ్ డైమండ్స్, కొండాపూర్ బ్రైడల్ జ్యువెలరీ షో 06 డిసెంబర్ నుండి 15 డిసెంబర్ 2024 వరకు ఆపరు ఉంటుంది ఇట్టి అవకాశం ని పట్టణ ప్రజలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని మలబర్ గోల్డెన్ డైమండ్స మలబార్ గోల్డ్ యమాన్యం తెలిపారు

## జన్మదిన సందర్భంగా కల్వకుంట్ల కవితను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు బి. నిరూప.



**తరంగాలు డిసెంబర్ 07 శేరి లింగంపల్లి**
శేరీలింగంపల్లి నియోజకవర్గం గోపి నగర్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బి.నిరూప జన్మదిన వేడుక సందర్భంగా మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

# ప్రజా అవసరాల పరిష్కారమే మా ఎజెండా.

-ఇచ్చిన హామీలకు మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.
-ప్రతి పథకాని సవివరంగా వివరించిన కాట శ్రీనివాస్ గౌడ్ నీలం మధు ముదిరాజ్
-బచ్చుగూడలో ప్రజా పాలన విజయోత్సవాలు.
-హాజరైన ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,





**తరంగాలుడిసెంబర్ 7 పటాన్ చేరు ప్రతినిధి**
ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పటాన్ చేరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామపంచాయతీ పరిధిలో పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు సాయి కుమార్, నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేండ్ల పాటు నిర్లక్ష్యం చేసిన అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఏడాదిలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన మార్కు పాలనను చూపిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని విడతల వారీగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీని పూర్తి చేశామని, సంక్రాంతి సందర్భంగా పెట్టుబడి సహాయమైన రైతు భరోసాను సైతం జమ చేస్తామని తెలిపారు. పదేండ్ల పాటు గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికొదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనను తెలంగాణ అస్తిత్వానికి జరిగిన అన్యాయాన్ని సరి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతోందని దశలవారీగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా మార్చుతామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో %ూజజ% మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కాట సుధారాణి, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా నగేష్ నాయక్ నియామకం పట్ల హర్షం



**తరంగాలు డిసెంబర్ 20 శేరిలింగంపల్లి**
శేరిలింగంపల్లి నియోజక వర్గం మాదాపూర్ డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ గా విద్యాధికుడు, గత ఎన్నికలలో కాంగ్రెస్ కంటేస్టెడ్ కార్పొరేటర్ డి. నగేష్ నాయక్ ను నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, హర్షంవ్యక్తంచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మాదాపూర్ చంద్ర నాయక్ తండాలో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తూ శనివారం అభినందన సభ, పాత్రికేయ సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.బి.సి ఛైర్మెన్ జెరిపేట్ జైపాల్ హాజరై నగేష్ నాయక్ ను శాలువా కప్పి సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం జేరిపెట్ జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు గా కొనసాగుతూ ఆగస్టు లో మరణించిన డి.సురేష్ నాయక్ ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పి. సి. సి ప్రెసిడెంటు మహేష్ కుమార్ గౌడ్ లు పార్టీ కోసం కృషి చేసిన వారి సేవలను తప్పక గుర్తిస్తూ పార్టీ నిర్మాణం లో వారికి కీలక పదవులు ఇవ్వడం ప్రారంభించారు అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు, అధికారంలో లేనపుడు పార్టీకి విశిష్ట సేవలు అందించిన వారి స్ఫూర్తితో వారి సోదరులు నగేష్ నాయక్ కార్పొరేషన్ ఎన్నికలలో మదాపూర్ కార్పొరేటర్ గా నిలబడడం జరిగింది అని ఈ సందర్భంగా తెలియజేసారు. సురేష్ నాయక్ తండ్రి, వారి చిన్నానల నుండి నగేష్ నాయక్ వరకు 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండా వీడ లేదని కాంగ్రెస్ పార్టీ పట్ల వారి కుటుంబం కి ఉన్న విధేయతకు ఇదే నిదర్శనం అని అలాంటి కుటుంబం నుండి వచ్చిన తమ్ముడు నగేష్ నాయక్, సురేష్ నాయక్ సతీమణి డి. లక్ష్మీ ప్రసన్న ల యొక్క సేవలను వినియోగించుకోవడానికి పార్టీ కష్టకాలంలో వెన్నంటి ఉన్న వారికి నేడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. సీనియర్ నాయకులు రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ నగేష్ నాయక్ మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ గా నియామకం అవడం అంకిత భావంతో పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కేడర్ కీ ఇస్తున్న ప్రాధాన్యత ను చూసి మేము గర్విస్తున్నాం అని అన్నారు. ఇతర పార్టీలలో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ యే బీద, బడుగు వర్గాల కొండంత అండగా ఉంటుంది, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తో నే సాధ్యం అని మహా సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల వారు చేరిన మంచిదేనని కానీ సీనియర్ నాయకులు ఐన వారిని వారి సేవలను తప్పక గుర్తించే విజన్ కాంగ్రెస్ పార్టీదని అన్నారు.విద్యాధికులు, అద్భుత ప్రసంగికులు వారి యుక్తి , శక్తి ని వారి కుటుంబ సభ్యుల ఆవశ్యకత ను గుర్తించి మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కి క్యాడర్ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం కోల్పోయిన మా సోదరుడు ఒక ఆశావాద సంకల్పం తో పెద్దలు జేరి పెట్ జైపాల్, పి.సి.సి ప్రతినిధి సత్యంరావు ల ప్రోత్సాహం పార్టీ కార్యకలాపాలలో విరివిగా అవిశ్రాంతంగా పాల్గొనేవారు. పార్టీ కి సేవలు అందించిడం యే ఆయన తొలి ప్రాధాన్యత తరువాతే కుటుంబం అని సురేష్ నాయక్ సతీమణి లక్ష్మి ప్రసన్న అన్నారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రజల సేవలో మా కుటుంబం నుండి నగేష్ నాయక్, సురేష్ నాయక్ వారసత్వాన్ని కొనసాగిస్తాడు అని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ప్రజా సేవకీ అంకిత భావంతో పనిచేస్తాడని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మాదాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నియామకం అవడానికి సహకరించిన ఎంబిసి ఛైర్మెన్ జేరిపెట్ జైపాల్ , పి. సి. సి ప్రతినిధి సత్యం రావు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్, ఎ మ్మెల్యే గాంధీ ల కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, మారెళ్ళ శ్రీనివాస్, మాదాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంటు ప్రేమ్ కుమార్, హనీఫ్, సద్దాం, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి, సర్దార్,నరేష్ లు పాల్గొన్నారు

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,7 డిసెంబర్ తరంగాలు**
శనివారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సోషల్ మీడియా వారియర్ కర్ణాకర్ నాయుడు ఇటీవల ఆరోగ్యం బాగోలేక మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారికి పార్టీ తరఫున వారి కుటుంబ సభ్యులను అన్ని విదాలుగా ఆదుకుంటామని తెలిపారు వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు వనం రాములు మునిసిపల్ వైస్ ఛైర్మెన్ కర్రెస్వామి రఘుపతి రెడ్డి బి ఆర్ ఎస్ ముఖ్యనాయకులు పెద్దింటి వెంకటేష్ రాజశేఖర్ సాయినాథ్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ మధు మొగులయ్య గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు బీచుపల్లి మద్దిలేటి అంజి రవి గుణసాగర్ భాస్కర్ అంజి శ్రీనివాసులు మన్యం కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## మారుతి కార్ల ధరలు మరింత పైకి

### -4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ



కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

**మహీంద్రా, ఎంజీ కూడా..**

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

## దిగి వచ్చిన గోల్డ్, సిల్వర్ రెట్లు.. ప్రధాన నగరాల్లో ఎలా ఉన్నాయంటే..

దేశంలో గత కొన్నాళ్లుగా బంగారం వెండి ధరల్లో హెచ్చు తగ్గులు ఏర్పడుతూనే ఉన్నాయి. అయితే పండగల సమయంలో ఆల్ టైం హైకి చేరుకున్న బంగారం ధర మళ్ళీ క్రమంగా దిగి వస్తున్నాయి. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక అయిన తర్వాత డాలర్ క్రమంగా బలపడడంతో పాలు దేశీయంగా పలు అంశాల నేపథ్యంలో పసిడి, వెండి ధరల పెరుగుదలకు బ్రేక్ పడింది. బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు గురవుతున్న క్రమంలో శుక్రవారం పెరిగిన ధరలు (శనివారం డిసెంబర్ 7వ) తేదీన తగ్గాయి. బంగారం ధరలు తగ్గితే ఆభరణాలు కొనుగోలు చేద్దామని ఆసక్తిగా ఎదురుచూసే పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.


(శనివారం డిసెంబర్ 7) హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 77,610 ఉంది. ఇదే క్రమంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,140కి చేరింది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన , విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి. శుక్రవారం పెరిగిన బంగారం,



వెండి ధరలు శనివారం తగ్గాయి. దేశంలో ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 71,290 ఉండగా 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు రూ. 77,760 ఉంది. చెన్నై లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.71,140 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు రూ. 7 7610 ఉంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.71,140 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు రూ. 7 7610 ఉంది. బెంగళూరు లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.71,140 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు రూ. 7 7610 ఉంది. వెండి ధరలు ఎలా ఉన్నాయంటే వెండి ప్రాచీన కాలం నుంచి బంగారం తర్వాత విలువైన లోహంగా వెండి ప్రసిద్ధిచెందినది. వెండిని కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది ఆసక్తిని చూపిస్తారు. దీంతో వెండి ధరల్లో కూడా హెచ్చుతగ్గులు ఉంటాయి. బంగారంలో బాటలోనే నడుస్తూ వెండి ధర కూడా దిగి వస్తుంది. శుక్రవారంతో పోలిస్తే కిలో వెండి ధర రూ. 100లు తగ్గి హైదరబాద్ లో కిలో వెండి ధర రూ. 1,00,900 లు గా కొనసాగుతోంది. అయితే ఈ ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు

## మూడేళ్లలో ప్రకటనలపై 73 ఫిర్యాదులు.. పార్లమెంట్‌లో కేంద్రం..!

గత మూడేళ్లలో ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్స్‌లో అసభ్యకరమైన, అభ్యంతరకమైన ప్రకటనలపై 73 ఫిర్యాదులు వచ్చాయని కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆయా ఫిర్యాదుల మూడంచెల వ్యవస్థ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ (సవరణ) నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిన యంత్రాంగంలో ప్రసారకర్తల స్వీయ నియంత్రణ, ప్రసారకుల స్వీయ నియంత్రణ సంస్థల స్వీయ నియంత్రణ.. కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ వ్యవస్థ వంటివి ఉన్నాయని మురుగన్ పేర్కొన్నారు. అడ్వర్టయిజ్‌మెంట్ కోడ్



ఉల్లంఘనలు ఎక్కడ కనిపించినా అడ్వైజ్, వార్నింగ్, అపాలజీ ఆర్డర్, ఏయిర్ ఆర్డర్ ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. మరో ప్రత్యేక ప్రశ్నకు బదులిచారు. ఓటీటీ ప్లాట్ ఫారమ్స్ ఐటీ రూల్స్, 2021లోని పార్ట్-ప్రకారం ప్రవర్తనా నియమావళిని అనుసరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. చట్టం ద్వారా నిషేధించిన కంటెంట్‌ను ఎవరూ ప్రసారం చేయరని.. నిబంధనల్లో ఇచ్చిన సాధారణ మార్గదర్శకాల ఆధారంగా కంటెంట్‌ని ఐదువర్గాలుగా వయసు ఆధారిత స్వీయ వర్గీకరణ చేయాల్సి ఉంటుందన్నారు. ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు పిల్లలకు వయసుతో సరిపడని కంటెంట్‌ని పరిమితం చేయడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటాయని కూడా ఈ కోడ్ చెబుతోందని మురుగన్ పేర్కొన్నారు.

## క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన బాల్ వేసిన సిరాజ్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతోంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత జట్టు 295 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఇప్పుడు అడిలైడ్ ఓవల్‌లో పింక్ బాల్ టెస్టులో మాత్రం తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ మౌనంగా ఉండగా, ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ విధ్వంసం సృష్టించాడు. ఇక బౌలింగ్ ప్రారంభించిన భారత్.. వికెట్ల కోసం తహతహలాడుతున్నారు. ఈ క్రమంలో మహ్మద్ సిరాజ్ తన బంతులలో ఆసీస్ బౌలర్లకు దడపుట్టిస్తున్నాడు. ఇందులో ఓ బంతి సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. అడిలైడ్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు వికెట్ల కోసం కష్టపడుతున్నారు. జస్ప్రీత్ బుమ్రాకు ఏకైక వికెట్ దక్కింది. హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్‌ల వికెట్ల కాలమ్ ఖాళీగా ఉంది. అయితే, సిరాజ్ తన బంతితో చర్చను వేడెక్కించాడు. ఒక వైరల్ వీడియోలో మీరు సిరాజ్ గంటకు 181.6 కిలోమీటర్ల వేగంతో బంతిని బౌలింగ్ చేయడాన్ని చూడొచ్చు. ఈ సంఘటన సిరాజ్



10వ ఓవర్ అంటే ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 25వ ఓవర్ సమయంలో ఇది చోటు చేసుకుంది. క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఏ బౌలర్ కూడా గంటకు 162 కిలోమీటర్ల వేగంతో బంతిని వేయలేకపోయాడు. గంటకు 181.6 కి.మీ వేగంతో బౌలింగ్ చేయడం ఇందులో చూడొచ్చు. అయితే, సిరాజ్ ఈ బాల్ డెలివరీ సమయంలో, స్పీడ్ గన్‌లో లోపం ఏర్పడి ఉండవచ్చు. దాని కారణంగా బంతి వేగం తప్పుగా చూపించినట్లు తెలుస్తోంది. క్రికెట్ మ్యాచ్‌లలో స్పీడ్ గన్‌లు పనిచేయకపోవడం కొత్త విషయం కాదు. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత వేగంగా బంతి వేసిన రికార్డు పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ పేరిట ఉంది. ఆ సమయంలో, అక్తర్ తన పదునైన బౌలింగ్‌తో ప్రతి బ్యాట్స్‌మన్‌లో భయాన్ని సృష్టించాడు. 2003 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌తో ఆడుతున్నప్పుడు అతను గంటకు 161.3 కిలోమీటర్ల వేగంతో బంతిని వేశాడు. అతని ఈ రికార్డు 21 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉంది. అదే ఓవర్‌లో అక్తర్ గంటకు 153.3, 158.4, 158.5, 157.4, 159.5 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయడం గమనార్హం. బ్యాట్స్‌మెన్ నిక్ నైట్ ముందున్నాడు. అక్తర్ ఈ ఓవర్ మెయిడిన్ ఓవర్ బౌలింగ్ చేయడం గమనార్హం.

## మిచెల్ మార్ష్ వికెట్ విషయంలో వివాదం

అడిలైడ్ టెస్టులో థర్డ్ అంపైర్ నిర్ణయం సంచలనం సృష్టించింది. పెర్త్ టెస్టు తర్వాత మరోసారి టీమ్‌ఇండియాపై చెత్త నిర్ణయాలు తీసుకుంటుందంటూ ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి, పింక్ బాల్ టెస్ట్ రెండో రోజున, అశ్విన్ వేసిన బంతికి మిచెల్ మార్ష్ ఎల్‌బిడబ్ల్యూ అప్పీల్ చేశారు. దానిని ఫీల్డ్‌లో ఉన్న అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా భారత జట్టు డీఆర్ఎస్‌ను ఉపయోగించినప్పటికీ విజయం సాధించలేదు. ఎందుకంటే, సరైన విచారణ లేకుండానే థర్డ్ అంపైర్ మార్ష్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాడు. అంపైర్ నిర్ణయంతో భారత ఆటగాళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 64వ ఓవర్లో మార్ష్ వికెట్ పడటంతో వివాదం నెలకొంది. ఈ ఓవర్ నాలుగో బంతికి ఎల్‌బీడబ్ల్యూ కోసం అప్పీల్ వచ్చింది.




టీమ్ ఇండియా సమీక్షించినప్పుడు, థర్డ్ అంపైర్ స్నికో మీటర్‌ను మాత్రమే తనిఖీ చేశాడు. ఏకకాలంలో వచ్చిన శబ్దం కారణంగా, బంతి ముందుగా మార్ష్ బ్యాట్‌కు తగిలిందని భావించాడు. ఈ విషయంలోనే వివాదం నడుస్తోంది. ప్రోటోకాల్ ప్రకారం, ఇటువంటి పరిస్థితులలో బాల్ ట్రాకింగ్, అల్ట్రా ఎడ్జ్ గమనించాల్సి ఉంటుంది. కానీ, థర్డ్ అంపైర్ దానిని తనిఖీ చేయలేదు. ఈ నిర్ణయంపై వ్యాఖ్యాతలు కూడా ఆశ్చర్యపోయారు.

# స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన ట్రావిస్ హెడ్

### డే/నైట్ టెస్ట్ చరిత్రలోనే అత్యంత వేగంగా శతకం

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ చరిత్ర సృష్టించాడు. డే/నైట్ టెస్ట్ చరిత్రలోనే అత్యంత వేగంగా శతకం బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా టీమిండియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ 111 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకొని ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో తన పేరిట ఉన్న రికార్డ్‌ను తనే తిరిగ రాసాడు. 2022లో ఇంగ్లండ్‌తో



హెూబర్ట్ వేదికగా జరిగిన పింక్ బాల్ మ్యాచ్‌లో 112 బంతుల్లో శతకం సాధించాడు. పింక్ బాల్ టెస్ట్‌ల్లో అత్యంత వేగంగా శతకం బాదిన టాప్-3 బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ ఉన్నాడు. వెస్టిండీస్‌తో ఓవల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 125 బంతుల్లో ట్రావిస్ హెడ్ శతకం సాధించాడు. పింక్ బాల్ టెస్ట్ చరిత్రలోనే అత్యధిక సెంచరీలు బాదిన రెండో ఆసీస్ బ్యాటర్‌గా ట్రావిస్ హెడ్ రికార్డ్ సాధించాడు. ఈ జాబితాలో మార్నస్ లబుషేన్ 4 శతకాలతో టాప్‌లో ఉండగా.. ట్రావిస్ హెడ్ మూడు సెంచరీలతో రెండో స్థానంలో నిలిచాడు. ఓవరాల్‌గా ట్రావిస్ హెడ్‌కు ఇది 8వ శతకం.ట్రావిస్ హెడ్(141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్స్‌లతో 140) విధ్వంసకర శతకంతో ఈ మ్యాచ్‌పై ఆసీస్ పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ దిశగా సాగుతున్న ఆసీస్ ఇప్పటికే 147 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. ట్రావిస్ హెడ్‌తో పాటు మార్నస్ లబుషేన్(126 బంతుల్లో 9 ఫోర్లతో 64) హాఫ్ సెంచరీతో రాణించాడు. ప్రస్తుతం క్రీజులో ప్యాట్ కమిన్స్(8 బ్యాటింగ్), మిచెల్ స్టార్క్(17 బ్యాటింగ్) ఉన్నారు.భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 180 పరుగులకు కుప్పకూలింది. తెలుగు తేజం, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42) దూకుడుగా ఆడగా.. కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

# పుష్ప 2కు అండగా నిలిచన జాన్వీకపూర్



అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమాకు హాలీవుడ్ చిత్రం ఇంటర్‌స్టెల్లార్ సినిమాకు సంబంధించి ఉత్తరాదిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇంటర్‌స్టెల్లార్. 2014లో విడుదలైన ఈ చిత్రం హాలీవుడ్‌లోనే కాకుండా ఇండియాలోను మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమా 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్ ప్లాన్ చేశారు. ఈ సినిమాను ఐమాక్స్ వెర్షన్ మాత్రమే రిలీజ్ చేయనుండగా.. ఇండియాలో కాకుండా వరల్డ్ వైడ్‌గా విడుదల చేస్తుంది చిత్రబృందం. దీనికి ముఖ్య కారణం ఇండియాన్ ఐమాక్స్‌ల్లో 'పుష్ప 2' ఉండటం. దీంతో ఇండియన్స్‌కు అసలు సినిమాలు చూడడం రాదని.. సైన్స్ ఫిక్షన్ వదిలేసి మాస్ సినిమాలకు ఎంకరేజ్ చేస్తున్నారని కొందరూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్పందిస్తూ.. 'పుష్ప2' సినిమాకు మద్దతుగా నిలిచింది. జాన్వీ మాట్లాడుతూ.. 'పుష్ప 2' కూడా ఒక సినిమానే కదా.. ఇంటర్‌స్టెల్లార్ సినిమాతో ఈ సినిమాను పోలుస్తూ ఎందుకు తక్కువ చేస్తున్నారు. ఏ హాలీవుడ్ సినిమాను మీరు సపోర్ట్ చేస్తున్నారో వాళ్లే ఇప్పుడు ఇండియన్ సినిమాల గురించి చర్చించుకుంటున్నారు.. ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ మనం మాత్రం మన సినిమాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది అంటూ జాన్వీ రాసుకోచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.




# పుష్పపై నెగటివ్ ప్రచారం

## వార్నింగ్ ఇచ్చిన మైత్రీ టీం

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే సూపర్ కలెక్షన్లు రాబడుతూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. అయితే సోషల్ మీడియాలో ఈ సినిమాపై నెగిటివ్ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. కొందరూ వ్యక్తులు వారి సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులను పుష్ప 2 సినిమాలోనివి అని ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ వార్తలపై తాజాగా నిర్మాణ సంస్థ స్పందిస్తూ. ఇలాంటి పనులు చేస్తున్నవారికి వార్నింగ్ ఇచ్చింది. ఊహాజనితమైన, సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులు పుష్ప-2 చిత్రంలోనివి అంటూ కొంత మంది కావాలని సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తున్నారు. వాంటెడ్ గా కొంత మంది సినిమాపై నెగటివ్ ప్రచారం కోసం కావాలని ఇలాంటివి పోస్ట్ చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా ఇలాంటి పోస్టులు పోస్ట్ చెయ్యటం మానుకోకపోతే అలాంటి వారిపై చట్ట పరమైన యాక్షన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. అంటూ మైత్రి మూవీ మేకర్స్ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చింది. ఊహాజనితమైన, సొంత క్రియేటీవిటితో పుట్టించిన కొన్ని డైలాగులు పుష్ప-2 చిత్రంలోనివి అంటూ కొంత మంది కావాలని సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తున్నారు. వాంటెడ్ గా కొంత మంది సినిమాపై నెగటివ్ ప్రచారం కోసం కావాలని ఇలాంటివి పోస్ట్ చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా ఇలాంటి పోస్టులు పోస్ట్ చెయ్యటం మానేయండి అని సూచించింది.



# సాయిపల్లవి తో నటించాలంటే భయం :

టాలీవుడ్ అగ్ర కథానాయికలలో సాయిపల్లవి ఒకరు. భానుమతి హైబ్రిడ్ పిల్లా అంటూ ఫిదా సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే కుర్రకారు మనసులను దోచుకుంది ఈ భామ. అనంతరం మిడిల్ క్లాస్ అబ్బాయి, పడి పడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం తదితర చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమాలో నటిస్తుంది. అయితే రీసెంట్‌గా ఒక టాక్ షోలో పాల్గోన్న నాగ చైతన్య సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దగ్గుబాటి హెూస్ట్‌గా చేస్తున్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోలో రీసెంట్‌గా నాగ చైతన్య గెస్ట్‌గా వచ్చాడు. అయితే షోలో భాగంగా రానా సాయి పల్లవి గురించి అడుగగా.. చైతూ మాట్లాడుతూ.. సాయిపల్లవితో నటించాలి అన్న.. డాన్స్ చేయాలన్న భయం వచ్చేస్తది బావ (రానా). నువ్వు సాయిపల్లవితో విరాట పర్వం సినిమా చేసి ఒక్క సాంగ్ కూడా పెట్టకుండా భలే తప్పించుకున్నావు. కానీ నాకు అలా లేదు తనతో చేసేటప్పుడు నేను బానే చేస్తున్నానా అని సందేహం వస్తుంది అంటూ నాగ చైతన్య చెప్పుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# ఇంకేప్పుడు నటించొద్దు అన్నారు..?

పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో అభినందనలు అందుకుంటున్న అందాల రష్మిక.. తన తాజా ఇంటర్వ్యూ ద్వారా ఆనందాన్ని వ్యక్తంచేస్తూ.. పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. "శ్రీవల్లి' లాంటి పాత్ర చేసినందుకు నన్నందరూ మంచి నటి అని మెచ్చుకుంటున్నారు. కానీ నా స్కూల్ టైమ్‌లో ఓసారి స్టేజ్ షో చేశా. అది ఎవరికీ నచ్చలేదు. కొందరైతే.. 'ఇంకెప్పుడూ నటించకు' అని ఉచిత సలహా కూడా పారేశారు' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక. ఇంకా చెబుతూ 'పదిమందిలో ఉన్నప్పుడు అక్కడ నన్నెవరూ నవ్వుతూ పలకరించకపోతే.. ఆ ప్రదేశంలో నేనుండలేను. అది నా బలహీనత. అంతేకాదు, కొన్ని రూమర్ల వల్ల కూడా కన్నీరు పెట్టుకున్న సందర్భాలున్నాయి. నా రెమ్యునరేషన్ గురించి ఏవేవో రాశారు. నిజానికి డబ్బు గురించి అస్సలు పట్టించుకోను. తొలి సినిమాకు తీసుకున్న పారితోషికం కేవలం రెండున్నర లక్షలు. నాకు క్యారెక్టర్ ముఖ్యం. అయితే.. డబ్బు తక్కువ ఇచ్చినా పర్లేదు కానీ.. ఫ్రీగా మాత్రం చేయకూడదనేది నా పాలసీ' అని చెప్పారు 'ఓ మంచి బయోపిక్‌లో నటించాలి. అలాగే.. 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్ర చేయాలి. ఈ రెండు కోరికలు ఎప్పుడు తీరతాయా అని ఎదురు చూస్తున్నా' అని తెలిపారు రష్మిక. ప్రస్తుతం రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, సికిందర్, ఛావా, థామ చిత్రాల్లో నటిస్తూ ఆమె

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**